RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers



హైదరాబాద్ | 13 డిసెంబర్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:163

# జర్మనీతో సుదీర్ఘకాలంగా స్నేహబంధం

**ఐటీ, డిఫెన్స్, ఫార్మా రంగాల్లో కలిసి పనిచేద్దాం**

**జర్మనీ పార్లమెంటు బృందంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**2047 విజన్ డాక్యుమెంట్ అద్భుతం, మీ లక్ష్యాలపై స్పష్టంగా ఉన్నారు: జర్మనీ పార్లమెంట్ బృందం**





జర్మనీ, భారతదేశం మధ్య సుదీర్ఘకాలంగా స్నేహబంధం కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో ఈ బంధం మరింత పటిష్టంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ప్రజాభవన్ లో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి జర్మనీ పార్లమెంటు బృందంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటు బృందాన్ని ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐటీ, డిఫెన్స్, ఫార్మా రంగాల్లో జర్మనీతో కలిసి పని చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి తెలంగాణ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుంది, కలిసి పని చేద్దామని డిప్యూటీ సీఎం తెలిపారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులను జర్మనీకి పంపడానికి తెలంగాణ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని, జర్మనీ ప్రసిద్ధి చెందిన మెటలర్జీ, కార్ల తయారీ రంగంలో జర్మనీతో కలిసి పని చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సీఎం జర్మనీ పార్లమెంట్ బృందానికి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది దీంతోపాటు మూసి పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగం పైన ఆసక్తిగా ఉంది, హైదరాబాద్ ఐటీ రంగానికి హబ్ గా వెలుగొందుతుందని ఈ రంగాల్లో జర్మనీతో కలిసి పని చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తున్న స్కిల్ యూనివర్సిటీ లో జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని తద్వారా తెలంగాణ విద్యార్థులు జర్మనీ భాష నేర్చుకొని జర్మనీ దేశంలో పనిచేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.


తెలంగాణ ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీ కి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయాల్లో చాలా దూర దృష్టితో సైబర్ ఆఫ్ %వఇ-శ్రీవఅఎవ% కేంద్రం ఏర్పాటు చేశామని ఈ రంగంలో లోతుగా అధ్యయనం చేస్తున్నామని జర్మనీ పార్లమెంట్ బృందానికి మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. సీనియర్ పోలీసు అధికారి ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ సెల్ ఏర్పాటు చేశామని, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ప్రత్యేకంగా రెండు ఫ్లోర్లు సైబర్ సెక్యూరిటీ కోసం కేటాయించామని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. జిల్లాల్లో కూడా సైబర్ సెక్యూరిటీ బృందాలను ఏర్పాటు చేసినట్టు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఆర్థిక నేరాలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయని, ఫైనాన్స్ రంగంలో సైబర్ ఫిషింగ్ ఎలా జరుగుతుంది, వాటిని అరికట్టేందుకు బెస్ట్ AI టూల్స్ వాడుతున్నట్టు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అద్భుతంగా ఉందని జర్మనీ పార్లమెంటు బృందం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించింది. ప్రతి రంగంలో సాధించాల్సిన లక్ష్యాలను ఈ విజన్ డాక్యుమెంట్ లో స్పష్టంగా పేర్కొనడం అభినందనీయమని, రాష్ట్ర ప్రగతి పట్ల మీ నిబద్ధత ఈ డాక్యుమెంట్ ద్వారా స్పష్టంగా తెలుస్తుందని జర్మనీ పార్లమెంట్ బృందం డిప్యూటీ సీఎం, మంత్రి శ్రీధర్ బాబుకు వివరించారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్ లేబర్ అంశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం కోరుకుంటున్నామని జర్మన్ పార్లమెంట్ బృందం వివరించింది. జర్మనీకి చెందిన పెట్టుబడిదారులు చాలామంది భారతదేశంలో పెట్టుబడులు పెట్టారని, తమ దేశానికి చెందిన BOSH వంటి ప్రసిద్ధ కంపెనీలు ఇక్కడ పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నాయి, తమ దేశానికి చెందిన ఇంజనీర్లు భారత దేశంలో, ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్నారని జర్మనీ పార్లమెంటు బృందం వివరించింది. భారతదేశానికి చెందిన 60 వేల మంది విద్యార్థులు జర్మనీలో వివిధ రకాల కోర్సులను అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు, స్కిల్డ్ లేబర్ కు భారతదేశం, తెలంగాణ రాష్ట్రంలో కొదవలేదని అన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్.

## కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ కన్నుమూత



ముంబయి డిసెంబర్ 12 కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్(90) కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. శివరాజ్ పాటిల్ మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. శివరాజ్ పాటిల్ మృతి తనను కలిచి వేసిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. లాతూరు ప్రాంతంలోని చాకూర్ గ్రామంలో 1935 అక్టోబర్ 12న జన్మించారు. అప్పట్లో లాతూరు హైదరాబాద్ స్టేట్‌లో ఉంది. బాంబే యూనివర్సిటీలో పిజి చేశారు. 1963లో విజయ పాటిల్‌ను వివాహం చేసుకున్నారు. శివరాజ్ పాటిల్, విజయ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. లాతూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఏడు సార్లు ఎంపి గెలిచి ప్రజలకు సేవలందించారు.

**తనకు కూడా టైమ్ వస్తుందని తానును కూడా ఏదో రోజు సిఎం అవుతా..**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

వార్తా 2 లో

# ఈశ్వరాచారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం..

**ఆత్మహత్యలు చేసుకోవద్దు.. బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం..**

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్..**

**ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరచారి కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం...**

**నష్టపరిహారం చెక్ ను కుటుంబానికి అందజేసిన మహేష్ కుమార్ గౌడ్ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం..**




కార్యక్రమంలో పాల్గొన్న బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, టీపీసీసీ సంవిధాన్ బచావో కమిటీ చైర్మన్ డా.వినయ్, కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, నూతి శ్రీకాంత్, మెట్టు సాయి, బిసి సంఘం నాయకులు గణేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈశ్వరచారి ఆత్మహత్య అత్యంత దురదృష్టకరమని, ఏ ఒక్కరు ఆత్మహత్య చేసుకోవద్దని, ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని అన్నారు. బిసి రిజర్వేషన్లు కోసం కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. ఎవ్వరు అధైర్యపడొద్దని, బిసి రిజర్వేషన్లు సాదించుకుంటామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట లో ని ఈశ్వరచారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్ ను అందజేశారు. దీనితోపాటు కుటుంబం లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని చెప్పారు.. బిసి సమాజం రిజర్వేషన్లు సాధన కోసం కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆయన కోరారు..



## జనవరిలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు

## శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు జాతర నాటికి పూర్తి చేస్తాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మేడారం / హైదరాబాద్ :- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమ్మక్క- సారలమ్మజాతర జనవరి నెలలో ప్రారంభం కానున్న నేపధ్యంలో జాతర కోసం శాశ్వత ప్రాతిపదికన విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాసరాజుతో కలిసి శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను,జంపన్న వాగు వద్ద పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

తొలుత సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజుల చేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు మరో వందేళ్ల వరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూసే విధంగా నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ జాతరకు గిరిజనులు, గిరిజనేతరులు దాదాపు కోటి మందికి పైగా హాజరవుతారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని మేడారం ప్రాంగణాన్ని మహా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. జాతర కోసం 50 కిలోమీటర్ల పరిధిలో భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,పూజారులు, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

13 డిసెంబర్ 2025 శనివారం

# ఒకే ఒక్క శాతం మంది దగ్గర 40 శాతం సంపద

దేశ ఆదాయంలో 58%.. ఉన్నత వర్గంలో ఉన్న టాప్ 10% వారికే దక్కుతోంది.భారత్‌లోని 40 శాతం సంపద అంతా ఒకే ఒక్క శాతం మంది సంపన్నుల వద్ద ఉంది.భారత్‌లో ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారు. స్థూల జాతీయాదాయం పెరుగుతున్నప్పటికీ చాలా దేశాల్లో ఆర్థిక అసమానతలు మాత్రం ఆశించిన స్థాయిలో తగ్గడం లేదని తాజా అధ్యయనమొకటి వెల్లడించింది. 2023 నాటికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు సగం జనాభా.. ఆదాయ అసమానతలు పెరిగిన దేశాల్లోనే ఉందని పేర్కొంది. 1990తో పోలిస్తే మాత్రం అంతర్జాతీయ జనాభాలో 94 శాతం మంది స్థూల జాతీయాదాయం పెరిగిందని తెలిపింది. దేశాల్లో, దేశాల మధ్య అసమానతలను తగ్గించడం ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో (ఎస్‌డీజీ) పదోది. దాన్ని సాధించడంలో ప్రపంచ పురోగతిని గుర్తించేందుకు ఫిన్లాండ్‌లోని ఆల్టో విశ్వవిద్యాలయం సహా పలు ఇతర సంస్థలకు చెందిన పరిశోధకులు భారత్, బ్రెజిల్, చైనా తదితర దేశాల్లో ఉమ్మడిగా తాజా అధ్యయనాన్ని నిర్వహించారు. సంబంధిత వివరాలు 'నేచర్ సస్టెయినబిలిటీ' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. అందులోని వివరాల ప్రకారం.. – 2023 నాటికి ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది.. అసమానతలు తగ్గిన దేశాల్లో నివసిస్తున్నారు. – నాలుగింట ఒక వంతు మంది.. 1990తో పోలిస్తే ఆదాయం, అసమానతలు రెండూ గణనీయంగా పెరిగిన ప్రాంతాల్లో ఉన్నారు. ఉత్తర భారత దేశంలో అసమానతలు స్థిరంగా ఉన్నాయి. దక్షిణ భారత రాష్ట్రాల్లో మాత్రం సమ్మిళిత పురోగతి కనిపించింది. ప్రజారోగ్యం, విద్య, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడులు పెరగడం, ఆర్థికాభివృద్ధి అందుకు దోహదపడ్డాయి. బ్రెజిల్‌లో పేద కుటుంబాలకు నగదు బదిలీ పథకాలు అసమానతలను తగ్గించేందుకు ఉపకరిస్తున్నాయి పేదలు మరింత పేదరికంలో కూరుకుపోతున్నారు" అన్న వాదన ఎన్నో ఏళ్లుగా ఉంది. ప్రస్తుతం జపాన్‌ను సైతం అధిగమించి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగినప్పటికీ మన దేశంలో ఆర్థిక అసమానతలు ఏ మాత్రం తగ్గడం లేదు.ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంత ఆర్థిక అసమానత భారత్‌లో ఉందని వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2026లో పేర్కొన్నారు. ఆ రిపోర్ట్ ప్రకారం.. దేశంలోని 40 శాతం సంపద ఒకే ఒక్క శాతం మంది వద్ద ఉంది.వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2026 అంచనాలను విశ్లేషకులు లుకాస్ చాన్సెల్, రికార్డో గోమెస్ కరెరా, రోవైదా మోష్రిఫ్, థామస్ పికెట్టి ఎడిట్ చేసి, ప్రచురించారు.ఇటీవలి కాలంలో అసమానతలు తగ్గే సూచనలు కనపడకుండాపోయాయని ఆ రిపోర్టు తెలిపింది. భారత్‌లోని అత్యంత సంపన్న 10% వర్గం సుమారు 65% సంపదను పొందుతోందని నివేదిక తెలిపింది.ఆదాయ అసమానలతు కూడా మామూలుగా లేవు. దేశ ఆదాయంలో 58% ఉన్నత వర్గంలో ఉన్న టాప్ 10% వారికే దక్కుతోంది. కిందిస్థాయిలో ఉన్న 50% వర్గం వారికి దేశ ఆదాయంలో కేవలం 15% మాత్రమే దక్కుతోంది.2014 నుంచి 2024 వరకు దేశంలోని సంపన్న టాప్ 10% వర్గం, బాటమ్‌లోని 50% వర్గం మధ్య ఆదాయం వ్యత్యాసం స్థిరంగా ఉందని నివేదిక తెలిపింది. అంటే పదేళ్ల క్రితం దేశంలో అసమానతలు ఎలా ఉండేవో ఇప్పుడూ అలానే ఉన్నాయి.భారతదేశంలో సగటు వార్షిక ఆదాయం పర్చేసింగ్ పవర్ పారిటీ ఆధారంగా సుమారు 6,200 యూరోస్, అంటే దాదాపు రూ.6.49 లక్షలు. సగటు సంపద పర్చేసింగ్ పవర్ పారిటీ ఆధారంగా సుమారు 28000 యూరోస్. మహిళల శ్రమ భాగస్వామ్యం 15.7% మాత్రమే ఉందని, గత దశాబ్దంలో పెరుగుదల లేకపోయిందని నివేదిక తెలిపింది.ఇక మొత్తంగా భారతదేశంలో ఆదాయం, సంపద, లింగ పరమైన అసమానతలు అధికంగా కొనసాగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక విభేదాలు స్పష్టంగా ఉన్నాయని ఇది సూచించింది.140 కోట్ల జనాభాలో దాదాపు 100 కోట్ల మంది తమ ఖర్చులను గణనీయంగా పరిమితం చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. మరోవైపు స్థిరమైన ఆదాయంతో స్వేచ్ఛగా ఖర్చు చేయగలిగే వారు కేవలం 13-14 కోట్ల మంది మాత్రమేనని ఈ అధ్యయనం సూచిస్తోంది. అంటే భారత మార్కెట్‌ను అర్థం చేసుకోవాలంటే కేవలంజనాభా పరంగా కాకుండా, ప్రజల ఆదాయ స్థాయిలను, ఖర్చు విధానాలను విశ్లేషించడం అవసరం. భారత్‌లో ఆర్థిక అసమతుల్యత గణనీయంగా ఉంది. నగరాల్లో ఉన్నత, మధ్య తరగతులకు మంచి ఆదాయ వృద్ధి కనిపిస్తున్నా, గ్రామీణప్రాంతాల్లో ఇంకా తక్కువ ఆదాయ స్థాయిలు కొనసాగుతున్నాయి. ఆదాయ వ్యవస్థ మెరుగుపడకపోతే వినియోగదారుల ఖర్చు సామర్థ్యం పెరగదు. దేశంలో చాలా మంది అనిశ్చిత ఉపాధిపై ఆధారపడటంతో, నిర్దిష్ట ఆదాయ స్థాయిని చేరుకోవడం కష్టమవుతోంది. 100 కోట్ల మంది వినియోగదారులు వ్యక్తిగత ఖర్చులను గణనీయంగా పరిమితం చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. వీరి ఆదాయం ప్రధానంగా ఆహారం, వైద్యం, విద్య వంటి అవసరాలకే సరిపోతోంది. విలాస వస్తువులు, గృహోపకరణాలు, వినోదం, టూరిజం వంటి విభాగాల్లో వీరు పెద్దగా ఖర్చు చేయడం లేదు. ఈ వాస్తవం మార్కెట్ వ్యూహాలపై గణనీయమైన ప్రభావం చూపుతోంది. మధ్యతరగతి, ఉన్నత వర్గాలే లక్ష్యం. భారత మార్కెట్‌ను అనేక కంపెనీలు మధ్యతరగతి, ఉన్నత వర్గాలను లక్ష్యంగా పెట్టుకుని అభివృద్ధి చేశాయి. అయితే, వినియోగ సామర్థ్యం పరంగా చూస్తే, తక్కువ ఆదాయం గల వినియోగదారులు పెద్ద సంఖ్యలో ఉన్నందున, మార్కెట్ వ్యూహాలను పునరాలోచించాల్సిన అవసరం ఉంది. ప్రీమియం ఉత్పత్తులతో పాటు, బడ్జెట్ -ఫ్రెండ్లీ ప్రోడక్ట్స్, స్థిరమైన ధరల వ్యూహాలు, ఫైనాన్స్- ఆధారిత వినియోగ మోడల్స్ ద్వారా ఈ వర్గాన్ని ఆకర్షించే మార్గాలను పరిశీలించాలి. భారత మార్కెట్ వృద్ధి కొనసాగాలంటే కేవలం ఉన్నత ఆదాయ వర్గాలను లక్ష్యంగా పెట్టుకోవడం సరిపోదు. తక్కువ ఆదాయ గల వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకుని, వారికి అందుబాటులో ఉండే ఉత్పత్తులు, సేవలు రూపొందించాలి. సరసమైన ధరల్లో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి తేవడం, ఈఎంఐ లేదా ఫైనాన్స్ మోడళ్లను ప్రవేశపెట్టడం, గ్రామీణ మార్కెట్లకు చేరువ కావడం ద్వారా వినియోగదారుల స్థాయిని విస్తరించుకోవచ్చు. డిజిటల్ విస్తరణ ద్వారా కూడా ఈ వర్గానికి మార్కెట్‌ను మరింత చేరువ చేయొచ్చు. ఈ మార్గాల్లో వ్యూహాలు అమలు చేస్తే తక్కువ ఆదాయంగల వినియోగదారుల ఖర్చు సామర్థ్యం పెరిగి, భారత ఆర్థికవృద్ధికి కొత్త దిశలో ఉత్సాహం లభించవచ్చు. ఆర్థిక అసమతుల్యతను అధిగమించాలంటే ఉపాధి కల్పన సరైన పరిష్కారంగా పరిగణించాలి. ప్రజల ఆదాయాన్ని పెంచేలా.. ప్రభుత్వ కార్యక్రమాలు.. ఉద్యోగ కల్పన పెంచడం, కార్మిక వేతనాలు పెంచడంతోపాటు, స్థిరమైన ఉపాధి అవకాశాలను పెంచడం, వ్యవసాయాన్ని ఆదాయ వృద్ధి మార్గంగా తీర్చిదిద్దేందుకు ఆధునికీకరణ, గోదాములు, ప్రత్యక్ష మార్కెటింగ్ విధానాలు అవసరం. వినియోగదారుల మార్కెట్ విస్తరణపై దృష్టి పెట్టడం అత్యవసరం. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వృద్ధిని సాధించవచ్చు.

# తనకు కూడా టైమ్ వస్తుందని తానును కూడా ఏదో రోజు సిఎం అవుతా..

## ఛేంజ్ ఆఫ్ ల్యాండ్స్ జివోల మీద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంతకం పెట్టారు
## బిఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పడం ఇంకా మొదలు పెట్ట లేదు
## టాస్ మాత్రమే వేశాను.. అసలు కథ ముందుందని..వారి బెదిరింపులకు భయపడను
## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ డిసెంబర్ 12  ఛేంజ్ ఆఫ్ ల్యాండ్స్ జివోల మీద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంతకం పెట్టారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు.తనకు కూడా టైమ్ వస్తుందని తానును కూడా ఏదో రోజు సిఎం అవుతానని అన్నారు. బిఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పడం ఇంకా మొదలు పెట్ట లేదని, బిఆర్ఎస్ నేలతపై మరోసారి ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అవినీతిపై అరెస్టులు ఉంటాయని చెప్పి.. ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని, హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు ఎలా మాట్లాడుతారు? అని ప్రశ్నించారు. అగ్నికి ఆజ్యం పోసింది బిఆర్ఎస్ అని కవిత విమర్శించారు. తన భర్త ఫొటో చూపిస్తూ..బిజెఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎందుకు మాట్లాడుతున్నారని, అప్పుడే ఎందుకంత భయపడుతున్నారని నిలదీశారు టాస్ మాత్రమే వేశానని, అసలు కథ ముందుందని, వారి బెదిరింపులకు భయపడనని అన్నారు. పదేళ్లలో తాను ఒక్క రూపాయి కూడా లాభం పొందలేదని, తాను సిఎం అయితే 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపై విచారణ చేయిస్తానని తెలియజేశారు. బిఆర్ఎస్ అవినీతి ప్రశ్నిస్తూ..సిఎం రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చారని, బిఆర్ఎస్ హయాంలో పరిశ్రమల భూమిని.. నివాస భూమిగా మార్చారని మండిపడ్డారు. పోచం పల్లి ఫామ్ హౌస్ కేసును ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని, మీరు చేసిన అక్రమాలను తనపై రుద్దొద్దని తనకు ఎవరితోనూ ఎలాంటి అండర్‌స్టాండింగ్ లేదని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో ఎంతో మందిని బెదిరించి డబ్బులు తెచ్చుకున్నారని కవిత ధ్వజమెత్తారు.

# మాయమాటలు చెప్పి యువతిపై ముగ్గురు వేర్వేరు ప్రదేశాలలో అత్యాచారం



అమరావతి డిసెంబర్ 12  మాయమాటలు చెప్పి యువతిపై ముగ్గురు వేర్వేరు ప్రదేశాలలో అత్యాచారం చేసిన సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడిపత్రిలోని ఓ గ్రామానికి చెందిన యువతి అనంతపురంలో డిప్లొమో సెకండ్ ఇయర్ చదువుతోంది. సొంత గ్రామం నుంచి అనంతపురం పోయే వచ్చేది. ఆటో డ్రైవర్ గురుమోహన్ పరిచయం కావడంతో మాయమాటలతో ఆమెను ప్రేమలోకి దించాడు. డిసెంబర్ 2న కాలేజీకి తీసుకెళ్తానని చెప్పి ఆటోలో తీసుకెళ్లాడు. సాయంత్రం ఇంటికి తీసుకెళ్తానని చెప్పి యువతిని తన ఇంటికి తీసుకెళ్లాడు. ఆమెపై అక్కడ బలవంతంగా అత్యాచారం చేసి మరుసటి రోజు సొంతూరుకు బస్సు ఎక్కించాడు. తాడిపత్రి చేరుకున్న తరువాత బస్సులో తెలిసిన యువకుడు ప్రదీప్ పరిచయం కావడంతో భయంతో అతడి వద్దకు వెళ్లింది. దీనిని అసరాగా తీసుకొని కడపలోని తన ఇంటికి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను తిరుపతి బస్సు ఎక్కించాడు. కాలేజీలో పరిచయమైన బ్రహ్మనాయుడుకు ఫోన్ చేయడంతో ఆమెను ఓదార్చి తన ఇంటికి యువతిని తీసుకెళ్లాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిపై మూడు రోజులు అత్యాచారం చేశాడు. బాధితురాలు బ్రహ్మనాయుడు నుంచి తప్పించుకొని ఇంటికి వెళ్లింది. జరిగిన విషయం తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. అప్పటికే తల్లిదండ్రులు తన కూతురు కనిపించడంలేదని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



సీఎం రేవంత్ రెడ్డి తో జూబ్లీ హిల్స్ నివాసం లో మర్యాదపూర్వకం గా భేటీ అయిన ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్.
తాజా రాజకీయ పరిస్థితుల పైన చర్చ.
తెలంగాణ లో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్ కు వివరించిన సీఎం.
సమావేశం లో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్,రామగుండం ఎంఎల్ ఏ రాజ్ ఠాకూర్,కాంగ్రెస్ సీనియర్ నేత రోహిన్ రెడ్డి.



బేగంపేట్ విమానాశ్రయంలో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ స్వాగతం పలికిన రాజ్యసభ సభ్యులు అనిల్‌కూమార్ యాదవ్ ,మాజీఎంపీ విహనుమంత్‌రావ్ ,మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ఉపాధ్యాక్షులు ఎస్.ధన్‌రాజ్ ,ఎక్స్ డైరెక్టర్ టీ.సతీష్ ,సీనీయర్ కాంగ్రెస్ నాయకులు మేడికొండ కూమార్ తదితరులు.

# పోలింగ్ అధికారులకు శిక్షణ

జయశంకర్ భూపాలపల్లి.డిసెంబర్ 12, రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు, 2025 పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని మహాదేవపూర్ మండలంలో 17.12. 2025 రోజున సర్పంచులకు మరియు వార్డ్ మెంబర్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నందున ఈరోజు మహదేవపూర్ మండలంలోని 162 పోలింగ్ స్టేషన్లకు ప్రిసైడింగ్ అధికారులుగా విధులు పడిన ఉద్యోగులకు మరియు 18 గ్రామపంచాయతీలకు స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు గా డ్యూటీ పడిన ఉద్యోగులకు శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండవ విడత ఒకరోజు శిక్షణ నిర్వహించబడినది. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎన్నికల సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులది ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలుపుతూ పోలింగ్ నిర్వహణ రోజు ముఖ్యమైందని పోలింగ్ దృష్ట్యా చేయాల్సిన అన్ని అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్కును ప్రతి ప్రిసైడింగ్ అధికారి తప్పకుండా చదవడమే కాకుండా అందులోని అన్ని నియమాలను పాటించాలని ఎంపీడీవో గారు సూచించారు. ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆయన కోరారు, అంతేకాకుండా ప్రిసైడింగ్ అధికారిగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. మరియు ఎన్నికల విధులకు నియమించబడ్డ ఉద్యోగులు ఎలాంటి పార్టీలకు, అభ్యర్థులకు అనుకూలంగా ఉండకూడదని ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు.   అనంతరం మండల విద్యాధికారి ప్రకాష్ గారు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ ఆఫీసర్ పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితా కాపీ, ప్రిసైడింగ్ అధికారి డైరీ , పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని , పోలింగ్ సమయం ముగిసిన తర్వాత క్యూలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు ఇవ్వాలని చివరి వ్యక్తి ఓటు వేసిన తర్వాత ప్రిసైడింగ్ అధికారి క్యూ వద్దకు వెళ్లి ఎవరూ లేరని నిర్ధారించుకొని పోలింగ్ స్టేషన్ తలుపులు మూసి ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లను సీలు చేయాలి అని సూచించినారు.

# పోస్టినా ఫౌండేషన్ ఆద్వర్యం లో 100 మంది పెదలకు బ్లాంకెట్స్ పంపిణీ




హైదరాబాద్ డిసెంబర్ 12 పోస్టినా ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతిఆద్వర్యం లో పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్, మరియు హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ సహాకారం తో సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని ఉప్పరపల్లి అత్తాపూర్ ఏరియాలో 100 మంది పెదలకు బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగినది .ఈ కార్యక్రం లో పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో పి.జగదీష్ కుమార్,జి మధుకర్ గౌడ్, ఎం. ఆనంద మురళి, సిహెచ్ .కళ, రూపా దేవి, షరీఫ్ ఉన్నిసా , లావణ్య ,ప్రేమలత, ఉషారాణి, శేషు, లతా, జోస్పిన్, సావిత్రి, కవిత, .శశి కుమారి, రాజు, .నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది

### రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా
### బిజె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను అరెస్టు



హైదరాబాద్ డిసెంబర్ 12 సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.ఇది ముమ్మాటికీ ఆర్థిక నేరమే నన్నారు. డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి %ా% ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారని హెచ్చరించారు. సీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ.100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యో శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమే మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్రానికి వచ్చే ప్రయోజనమేంటో సీఎం చెప్పాలని డిమాండ్ చేసారు.



# పంచాయతీ ఎన్నికల ఫేజ్-1 ఫలితాల్లో బిజెపి కి గ్రామీణ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి ధన్యవాదాలు

### బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



హైదరాబాద్ డిసెంబర్ 12 పంచాయతీ ఎన్నికల ఫేజ్%-%1 ఫలితాల్లో భారతీయ జనతా పార్టీకి గ్రామీణ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి హృదయపూర్వక ధన్యవాదాలు. బిజెపి మంచి విజయం సాధించడం%ా% గ్రామాల్లో పార్టీ క్రమేణా బలోపేతం అవుతోందని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధికి కట్టుబడి ఉంది.గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు- కొత్త రోడ్లు, వీధి దీపాలు, స్మశానవాటికలు, రైతు వేదికలు, పేదల కోసం ఉచిత బియ్యం, పక్కా ఇండ్లు, మరుగుదొడ్లు, ఉజ్వలా గ్యాస్ కనెక్షన్లు, మహిళ సంఘాలకు రుణాలు, యువతకు స్వయం ఉపాధి పథకాలు, ఉపాధి హామీ నిధులు, తాగునీరు, ఆరోగ్య భద్రత, పిఎం కిసాన్ వంటి పథకాలు - గ్రామీణ జీవనాన్ని గణనీయంగా మార్చుతున్నాయి. ఈ అభివృద్ధి పట్ల ఉన్న ప్రజల నమ్మకమే బిజెపికి వచ్చిన ఈ విజయానికి కారణం.ఇంకా మిగిలిన స్థానిక సంస్థల ఫేజ్%-%2, ఫేజ్%-%3 ఎన్నికల్లో బిజెపి మరింత బలంగా పోటీ చేస్తుంది. బిజెపి కార్యకర్తలందరికీ విజ్ఞప్తి- ప్రజల్లోకి వెళ్లండి, గ్రామాల్లో కేంద్రం చేస్తున్న అభివృద్ధిని వివరించండి, బిజెపిని మరింత బలపరచండి. గ్రామాల అభివృద్ధి కోసం%ా% గ్రామ భవిష్యత్తు కోసం%ా% మిగిలిన రెండు దశల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపిని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేసారు.

# శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ శుక్రవారం సభ కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు తమ ఆరోగ్యం, పిల్లల పోషణ పట్ల అవగాహన వస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాల అవగాహన మాత్రమే కాకుండా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. దీనివల్ల చాలామంది మహిళలు రక్తహీనత గురించి తెలుసుకుని అధిగమించారని అన్నారు. తమ పిల్లలు ఎంత బరువు, ఎంత ఎత్తు ఉండాలి అనే విషయం పట్ల తల్లులకు అవగాహన పెరుగుతోందని తెలిపారు. తద్వారా పిల్లలకు పోషకాహారం అందజేస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని తెలిపారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగ పిల్లలు ఉన్నట్లయితే వారిని భవితా కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టీఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబితా కుమారి, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం కౌన్సిలర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డే కు భారీ సంఖ్యలో సందర్శకులు ఆసక్తికరంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ అంశం పై సదస్సు








హైదరాబాద్, డిసెంబరు 12:: ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనే థీమ్‌తో కొనసాగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డే కు మూడవ రోజు శుక్రవారం నాడు వేలాది మంది తో కిటకిటలాడింది. "రియల్ లైఫ్‌లో రిజిలియెన్స్" అనే అంశంపై ప్రారంభమైన నేటి సెషన్ కు నగరంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు హాజరై చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చలో, వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో రిజిలియెన్స్ యొక్క ప్రాముఖ్యత, వ్యక్తిగత, వృత్తి పరంగా ఎదురయ్యే ఒత్తిడులు, సవాళ్లను ఎదుర్కోవడం, కొత్త మార్పులకు త్వరగా అలవాటు పడే నాయకత్వ నైపుణ్యాలు, AI, మీా వంటి ఆధునిక సాంకేతికతల నేపథ్యంలో భవిష్యత్ సిద్ధత, యువతలో గ్రోత్-మైండ్‌సెట్, సమస్య పరిష్కార దృష్టికోణాన్ని అభివృద్ధి చేయడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. ఈ సదస్సులో జి. సత్యనారాయణ, మాజీ చైర్మన్, UIDAI; మాజీ ఐఏఎస్, జితేంద్ర పుచ్చ, చీఫ్ డెలివరీ ఆఫీసర్, మాస్టెక్ డిజిటల్, శ్రీనివాస్ అత్రేయ, CTO, అవికా, కిషోర్ ఉప్పలపాటి, CEO, Qylis లు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ముఖ్యంగా ఆకర్షణీయమైన అంశం విద్యార్థుల అద్భుతమైన పాల్గొనడం. వేలాది మంది మధ్య జరిగిన ఈ చర్చలో విద్యార్థులు ఎంతో చురుకుగా ప్రశ్నలు అడిగారు, ప్యానెల్‌తో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పెస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్, టూరిజం, ఎడ్యుకేషన్,,కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు చివరి రోజైన శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు అగ్రికల్చర్, రురల్ ట్రాన్స్ఫర్మేషన్ , ఫార్మర్స్ రైసింగ్ అనే అంశంపై సదస్సు జరుగుతుందని ఆ ప్రకటనలో వెల్లడించారు. ఈ రోజు కార్యక్రమానికి దాదాపు ఆరువేలు పైగా హాజరు కాగా వీరిలో ఐదు వేళా మంది విద్యార్థులు,1000 ప్రజలు పాల్గొన్నారు.

# మళ్లీ మొదటికొచ్చిన వివేకా కేసు



కడప, డిసెంబర్ 12 వైఎస్ వివేకా హత్య కేసు క్లైమాక్స్‌లో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఒక అడుగు ముందుకు..రెండు అడుగులు వెనక్కు..ఆల్ మోస్ట్ దర్యాప్తు కంప్లీట్..అయినా ఇంకా ఎక్కడో డౌట్ అన్నట్లుగా కొనసాగుతోన్న వివేకా హత్య కేసు వివాదం ఎంతకు కొలిక్కి రావడం లేదు. వివేకా కూతురు సునీత న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారు. లేటెస్ట్‌గా ఆమె లేవనెత్తిన పలు అంశాలపై దర్యాప్తునకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే వివేకా హత్య కేసులో నిందితుల ఫోన్ కన్వర్జేషన్ కీలక ఆధారంగా మారింది.ఇప్పటికే వివేకా హత్య కేసు తొలి దర్యాప్తు అధికారి సీఐ శంకరయ్యను ఏపీ సర్కార్ డిస్మిస్ చేసింది. వివేకా హత్య జరిగినప్పుడు పులివెందుల సీఐగా ఉన్న శంకరయ్య.. సాక్ష్యాధారాలు చేరిపివేస్తున్నా చూస్తూ ఊరుకున్నారన్న ఆరోపణలను ఫేస్ చేస్తున్నారు. అయితే ఈ ఎపిసోడ్ ఇలా ఉండగానే లేటెస్ట్‌గా సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాలు ఆసక్తికరంగా మారాయి.వివేకా హత్య కేసులో ఇన్ డీటేయిల్డ్ దర్యాప్తు జరగలేదని, పలు అంశాలపై దర్యాప్తు అసంపూర్తిగా ఉందని నిందితులు చెప్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సీబీఐ కోర్టును కోరారు సునీతారెడ్డి. వివేకా హత్య కేసులో మిగతా దర్యాప్తు కంటిన్యూ చేయాలంటూ సునీత వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు..కీలక ఆదేశాలు ఇచ్చింది.వివేకా హత్య కేసులో కొన్ని అంశాలపై రీఇన్వెస్టిగేషన్‌కు సీబీఐ కోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు డైరెక్షన్‌లో కేసును మళ్లీ విచారించాలని వివేకా కూతురు సునీత సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు..కొన్ని అంశాలపై మాత్రం ఇన్వెస్టిగేషన్‌కు అనుమతులు ఇచ్చింది. ౦2 సునీల్ యాదవ్ బ్రదర్ కిరణ్, వైఎస్ భాస్కర్ రెడ్డి సోదరుడి కుమారుడు అర్జున్ రెడ్డి ఫోన్ సంభాషణపై దర్యాప్తు చేయాలని కోర్టు ఆదేశించింది. నెల రోజుల్లోపు దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించింది.సీబీఐ కోర్టు ఉత్తర్వులు ప్రకారం వివేకా హత్య కేసులో మళ్లీ పాక్షిక దర్యాప్తు జరగనుంది. ఆ ఇద్దరి ఫోన్ కన్వర్జేషన్‌పై దర్యాప్తునకు సీబీఐ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ కేసులో సునీత వ్యక్తం చేసిన అన్ని సందేశాలపై కోర్టు విచారణకు అనుమతించలేదు. అంతేకాకుండా పాక్షిక దర్యాప్తును నెలరోజుల్లో పూర్తి చేయాలని కూడా కోర్టు చెప్పడం ఉత్కంఠ రేపుతోంది.అయితే సునీత వ్యక్తం చేస్తున్న డౌట్స్‌పై కోర్టు విచారణకు ఆదేశించకపోవడం..నిందితులకు కాస్త రిలీఫేనన్న చర్చ జరుగుతోంది. హత్య జరిగిన రోజు కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఫోన్ నుంచి వైసీపీ పెద్దలకు ముందే సమాచారం ఇచ్చి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు సునీత. ఈ విషయంపై దర్యాప్తు జరపలేదని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రిటైర్డ్ ఐఏఎస్ అజేయ్ కల్లం తన వాంగ్మూలంలో ఉదయం 5 గంటలకు హైదరాబాద్ లోటస్ పాండ్‌లో తాము జగన్‌తో సమావేశంలో ఉండగా, భారతి నుంచి జగన్‌కు పిలుపు వచ్చిందని, ఆ తర్వాత జగన్ తమతో వివేకా మరణంపై చెప్పారని అజేయ్ కల్లాం వాంగ్మూలమిచ్చారని గుర్తు చేశారు సునీత.అయితే భారతికి ఎలా సమాచారం వచ్చింది.? ఎవరి నుంచి వచ్చిందన్న అంశంపై సీబీఐ దర్యాప్తు చేయలేదని, ఆ అంశాలపై దర్యాప్తు చేయాలని సునీత కోరారు. కేసు విచారణను సీబీఐ సగంలోనే వదిలేసిందని, నిందితులు పొంతన లేని వాంగ్మూలాలు ఇవ్వడంపైనా సీబీఐ దృష్టిపెట్టలేదని సునీత అభ్యంతరం వ్యక్తం చేశారు.అయితే కోర్టు మాత్రం సునీత లేవనెత్తిన అన్ని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం అర్జున్ రెడ్డి, కిరణ్ యాదవ్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలపైనే దర్యాప్తునకు ఆదేశించింది. హత్య జరిగిన రోజు తెల్లవారుజామున 1.42 గంటల సమయంలో కిరణ్ యాదవ్ నుంచి అర్జున్ రెడ్డికి..వివేకా సర్ చనిపోయాడనే మెసేజ్ వెళ్లిందని సీబీఐ గుర్తించింది. కానీ, ఆ మెసేజ్‌పై దర్యాప్తు చేయలేదని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు కోర్టు తీర్పుతో ఈ విషయంపైనే దర్యాప్తు కొనసాగనుంది.

# చంద్రబాబు తర్వాతే లోకేష్, పవన్

విజయవాడ, డిసెంబర్ 12, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపాలనలో ప్రతి నిర్ణయం గణాంకాలకు ఆధారపడిందనే విషయం అధికార యంత్రాంగం మాత్రమే కాదు, ప్రజలకూ తెలిసిందే. మాటలు కాకుండా వాస్తవాలు, డేటా ఆధారిత వివరాలు ప్రజల ముందు ఉంచడం ఆయన ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పద్ధతి. ఇదే విధానంతో ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో కూడా సీఎం చంద్రబాబు వివిధ శాఖల ఫైల్ క్లియరెన్స్ వివరాలను బహిర్గతం చేశారు.

ఎవరు ఎంత వేగంగా ప్రజాసంబంధ ఫైళ్లను పూర్తి చేశారో అంకెలతో వివరించడంతో అధికారులు, మంత్రులు అందరూ మరింత అప్రమత్తమయ్యారు.మంత్రుల పనితీరును పరిశీలిస్తూ విడుదల చేసిన ఈ సమాచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరో స్థానంలో ఉండడం ప్రత్యేకంగా కనిపించింది.

ఆయన తరువాత స్థానాల్లో నారా లోకేష్ తొమ్మిదవ స్థానంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పదకొండవ స్థానంలో ఉన్నారు. అయితే ఈ ముగ్గురికంటే ముందుగా ఐదుగురు మంత్రులు ఫైళ్ల పరిశీలనలో వేగం ప్రదర్శించడం గమనించదగిన విషయం. మొదటి స్థానాన్ని డోలా బాల వీరాంజనేయ స్వామి దక్కించుకున్నారు. ప్రజల నుండి వచ్చిన ఫైళ్లను ఆయన సగటుగా రెండు రోజులు 41 నిమిషాల్లో పరిష్కరించడం ఈ ర్యాంక్‌కు ప్రధాన కారణం. మొత్తం 651 ఫైళ్లను క్లియర్ చేసి ముందంజలో నిలిచారు.ఆ తరువాత స్థానాల్లో నిమ్మల రామానాయుడు, ఎన్.ఎస్.డి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, పొంగూరు నారాయణ ఉన్నారు. అదే సమయంలో ఫైల్ క్లియరెన్స్ లో ఆలస్యంగా ఉన్న చివరి ఐదు స్థానాలను కొలుసు పార్థసారథి నాదెండ్ల మనోహర్ , పయ్యావుల కేశవ్ , కొల్లు రవీంద్ర, మడింపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆక్రమించారు.సమీక్షలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సేవలను పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా అందించేలా వ్యవస్థ సిద్ధం అవుతుందని చెప్పారు. కొంతమంది శాఖలు ఇప్పటికీ భౌతిక విధానంలో సేవలు అందిస్తున్నాయని, వెంటనే డిజిటల్ పద్ధతులకు మారాలని సూచించారు. ప్రజలకు అవసరమైన ఏ సేవకైనా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా "మనమిత్రా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి తెస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ సేవల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలనీ కూడా ఆదేశించారు.డేటాను ఆధారంగా చేసుకుని పాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, వేగవంతమైన ఫైల్ క్లియరెన్స్‌తో పారదర్శకతకు మరొక మెట్టు వేసినట్లు అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మీకు స్మార్ట్ రేషన్ కార్డు

ఏలూరు, డిసెంబర్ 12 ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రజలకు సులభంగా, పారదర్శకంగా రేషన్ అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అక్రమార్కులకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఆగస్టు నుంచి వీటిని పంపిణీ చేస్తోంది ఏపీ. ఇప్పటికే చాలా వరకు పంపిణీ చేసింది.గ్రామ, వార్డు సచివాలయాల్లో అధికారులకు అప్పగించే బాధ్యతను ఇచ్చింది. అంతేకాదు వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. ఈ నెల 15వ తేదీ వరకు పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. అయితే చాలా మంది లబ్ధిదారులు ఇంకా వాటిని తీసుకోలేదు. వేలాది కార్డులు పంపిణీ చేయలేదు. 15వ తేదీ తర్వాత వాటిని కమిషనరేట్‌కు పంపనున్నారు.గడువు దగ్గరకు వచ్చినా.. సరే అర్హులైన కొందరు స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకోలేదు. ఇంకా చాలా కార్డులు పంపిణీ కోసం ఎదురుచూస్తున్నాయి. కొందరికి కార్డులు తీసుకోవాలని సమాచారం ఇస్తున్నా స్పందించడం లేదని అధికారులు చెబుతున్నారు. సచివాలయ సిబ్బంది, డీలర్లు వారికి ఇచ్చేందుకు ప్రయత్నాలు చేసిన కొన్ని ప్రాంతాల్లో కుదరడం లేదు.అయితే ప్రస్తుతం అందుబాటులో లేకుండా ఉన్నవారు స్మార్ట్ రేషన్ కార్డు తీసుకోకపోవడంపై ఆందోళనలో ఉన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గడువు ఈ నెల 15వ తేదీతో ముగుస్తుంది. ఒకవేళ కార్డులు తీసుకోకుంటే రద్దు చేస్తారని చాలా మంది అపోహలో ఉన్నారు. కానీ ప్రభుత్వం ఆ విధంగా చేయదు.సచివాలయాల్లో చిరునామాతోపాటుగా స్మార్ట్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ.200 రుసుము చెల్లించాలి. తర్వాత కమిషనరేట్ నుంచి చిరునామాకు రేషన్ కార్డు పంపిస్తారు. ఈ పోస్ యంత్రంలో స్మార్ట్ రేషన్ కార్డులను స్వైప్ చేయగానే.. లబ్ధిదారుల వివరాలు కనెక్ట్ అవుతాయి. బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్, ఐరిస్ స్కాన్ ద్వారా కూడా స్కాన్ చేసి సరకులు అందిస్తారు.

# ట్రాఫిక్ సమస్యలకు చెక్

తిరుపతి, డిసెంబర్ 12 తిరుపతి అభివృద్ధికి తగ్గట్టుగానే ట్రాఫిక్ కూడా భారీగా పెరుగుతోంది. స్థానికంగా విస్తరిస్తున్న నగరం, వివిధ ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి వస్తున్న భక్తుల వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఇబ్బంది పెడుతోంది. అందుకే ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణానికి సిద్ధమవుతోంది తుడా. దీనికి సంబంధించిన ప్రక్రియను కూడా ప్రారంభించింది. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ దివాకర్ రెడ్డి అధికారులతో కలిసి తిరుపతిలో పర్యటించారు. ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదించిన ప్రాంతాల్లో తిరిగి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. తిరుపతి గ్రామీణ, చంద్రగిరి,రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట మండలాల్లో ప్రాంతాలను ఆయన చెక్ చేశారు. దాదాపు 90 కిలోమీటర్ల మేర ఈ ఔటర్ రింగ్ రోడ్డును ప్రారంభించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రాంతాల్లో సర్వే కూడా ప్రారంభించారు. 2014లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వైకుంఠ మాల పేరుతో ఈ ఔటర్ రింగ్‌రోడ్డును ప్రతిపాదించారు. అప్పట్లో ఇది ప్రతిపాదన దశలోనే ఆగిపోయింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ దీనిని పక్కన పెట్టేసింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తిరుపతిపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరం రూపు రేఖలు మార్చేయాలని చూస్తోంది. అందుకే రోడ్ల అభివృద్ధితోపాటు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంది. ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న తిరుపతికి భక్తులతోపాటు పర్యాటకులు భారీగా తరలి వస్తుంటారు. వచ్చిన వాళ్లకు ఇబ్బంది లేకుండా ఉండేలా ట్రాఫిక్‌లో సమయం వృథా కాకుండా ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదన మళ్లీ తెరపైకి తెచ్చింది. ఇది పూర్తి అయితే తిరుపతికి కొత్త కళ వస్తుందని అంటున్నారు. వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు సిద్ధం చేస్తారు. టెండర్లు పిలవనున్నారు.

# లిక్కర్ కేసు... జయచంద్రారెడ్డి అరెస్ట్

విజయవాడ, డిసెంబర్ 12 ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఎట్టకేలకు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ భారీ కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ బహిష్కృత నేత దాసరపల్లి జయచంద్రారెడ్డిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా పరారీలో ఉన్న ఆయన్ను బెంగళూరులో అదుపులోకి తీసుకుని, విచారణ నిమిత్తం రాష్ట్రానికి తరలిస్తున్నారు. ఈ అరెస్టుతో కేసు విచారణ తుది దశకు చేరుకుందని భావిస్తున్నారు.ములకలచెరువు కేంద్రంగా సాగిన ఈ నకిలీ మద్యం దందా కేవలం ఒక చిన్న తరహా నేరం కాదు. ఇది ఒక వ్యవస్థీకృత నేరంగా ఎక్సైజ్ శాఖ గుర్తించింది. ప్రముఖ బ్రాండ్ల పేరుతో నకిలీ మద్యాన్ని తయారు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే భారీ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. ఈ దందా వెనుక ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావుకు, జయచంద్రారెడ్డికి మధ్య ఉన్న చీకటి ఒప్పందాలే ఈ సామ్రాజ్యం విస్తరించడానికి కారణమని దర్యాప్తులో తేలింది.పోలీసుల రిమాండ్ రిపోర్ట్, ప్రాథమిక విచారణ ప్రకారం జయచంద్రారెడ్డి పాత్ర ఈ కేసులో చాలా కీలకం. నకిలీ మద్యం తయారీకి అవసరమైన భారీ పెట్టుబడిని, మౌలిక వసతులను సమకూర్చడంలో జయచంద్రారెడ్డి ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తనకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి, అధికారుల కళ్లు గప్పి ఈ దందాను నిరాటంకంగా సాగించడంలో అద్దేపల్లి జనార్దన్ రావుకు అండదండలు అందించారని పోలీసులు పేర్కొన్నారు. కేవలం పెట్టుబడికే పరిమితం కాకుండా, మద్యం తయారీ, రవాణా వ్యవహారాలన్నీ జయచంద్రారెడ్డి కనుసన్నల్లోనే సాగినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది.జయచంద్రారెడ్డి అరెస్ట్ రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చిన వెంటనే తెలుగుదేశం పార్టీ ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించింది. తద్వారా అవినీతి, అక్రమాల విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్టానం స్పష్టమైన సంకేతాలిచ్చింది. వాస్తవానికి ఎన్నికల ముందే జయచంద్రా రెడ్డి వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. టీడీపీ తరపున తంబళ్లపల్లె నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి, నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతోంది. సొంత పార్టీకి చెందిన వారైనప్పటికీ, తప్పు చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పడానికి ఈ అరెస్ట్ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఈ కేసులో ఇప్పటివరకు 31 మందిని అరెస్ట్ చేయగా, జయచంద్రారెడ్డి అరెస్టుతో ఆ సంఖ్య 32కి చేరింది. ఆయన్ను మదనపల్లె ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి లోతుగా విచారించనున్నారు.ములకలచెరువు ఘటన కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా, రాష్ట్రంలోని ఎక్సైజ్ వ్యవస్థలోని లోసుగులను, రాజకీయ నాయకుల అండతో చెలరేగిపోయే మాఫియా తీరును బయటపెట్టింది. జయచంద్రారెడ్డి అరెస్ట్ ఈ కేసులో న్యాయం జరగడానికి, భవిష్యత్తులో ఇటువంటి ప్రాణాంతక దందాలు పుట్టకుండా అడ్డుకట్ట వేయడానికి ఒక కీలక ముందడుగు. ఇప్పుడు అందరి దృష్టి మదనపల్లెలో జరగబోయే విచారణపైనే ఉంది.

# నాలుగు ఎమ్మెల్సీలకు భారీగా డిమాండ్

విజయవాడ, డిసెంబర్ 12 ఏపీలో టిడిపి కూటమి పాలన నడుస్తోంది. కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉంది. రాజకీయ పరస్పర ప్రయోజనాలు పొందుతున్నాయి టిడిపి, బిజెపి. మరోవైపు జనసేనకు సైతం ఆ రెండు పార్టీలు ఎనలేని ప్రాధాన్యమిస్తున్నాయి. ఈ తరుణంలో మూడు పార్టీలకు నామినేటెడ్ పదవులతో పాటు ఎమ్మెల్సీ పదవులు దక్కాయి. కానీ జనసేనకు రాజ్యసభ స్థానం ఇంతవరకు లభించలేదు. వచ్చే ఏడాది రాజ్యసభలో జనసేన ఖాతా తెరిచే అవకాశం ఉంది. వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ఓ నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యులు కాగా.. ఒకరు టిడిపి ఎంపీ ఉన్నారు. ఈ నాలుగు ఎంపీ పదవులు ఖాళీ అవడంతో కూటమి పార్టీలు సర్దుబాటు చేసుకునే అవకాశం ఉంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వాని పదవీ విరమణ చేయనున్నారు. టిడిపి నుంచి సానా సతీష్ పదవి పూర్తి కానుంది. అయితే సతీష్ మొన్ననే రాజ్యసభ సభ్యుడిగా ప్రమోట్ అయ్యారు. అది మోపిదేవి వెంకటరమణ రాజీనామాతో ఖాళీ అయిన స్థానం. దాదాపు ఏడాది కాలం మాత్రమే ఆ పదవికి గడువు ఉండగా సనా సతీష్ ని ఎంపిక చేశారు. ఇప్పుడు ఆయన కూడా పదవి విరమణ చేస్తారు. మొత్తం నాలుగు రాజ్యసభ పదవులు ఖాళీ కావడంతో కూటమి పార్టీల నుంచి విపరీతమైన పోటీ ఉంటుంది.మొత్తం నాలుగు పదవుల్లో రెండు టిడిపికి, ఒకటి బిజెపికి, మరొకటి జనసేనకు దక్కే అవకాశం ఉంది. టిడిపికి సంబంధించి కీలక నేత. ఆయనకు పదవి ఇచ్చి ఏడాది అవుతున్న క్రమంలో మరోసారి రెన్యువల్ ఖాయం. అయితే మిగిలిన ఒక రాజ్యసభ పదవికి విపరీతమైన పోటీ ఉంది. ప్రధానంగా గల్లా జయదేవ్ పేరు వినిపిస్తోంది. 2014, 2019 ఎన్నికల్లో గెలిచారు గల్లా జయదేవ్. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. మొన్న ఎన్నికల్లో ఆయన పోటీ చేసి ఎంపీగా గెలిచి ఉంటే కేంద్రమంత్రి కావడం ఖాయం. ఆయన స్థానంలో పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ గెలిచి కేంద్ర మంత్రి అయ్యారు. క్రియాశీలక రాజకీయాలకు దూరమైన గల్లా జయదేవ్ టిడిపి తో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. రాజ్యసభకు ఎంపిక కావడం ద్వారా మరోసారి పార్లమెంట్లో అడుగు పెట్టాలని భావిస్తున్నారు.మరోవైపు పార్టీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తన సీనియారిటీని దృష్టిలో పెట్టుకొని రాజ్యసభ పదవి కోరుతున్నారు. కొద్ది రోజుల కిందట ఆయన ఎమ్మెల్సీగా పదవి విరమణ చేశారు. ఆయన పేరు గవర్నర్ పోస్ట్ కు వినిపించింది. కానీ ఆ పదవి అశోక్ గజపతి రాజుకు వరించింది. చంద్రబాబుకు సమకాలీకుడు యనమల రామకృష్ణుడు. 1995 టీడీపీ సంక్షోభ సమయంలో స్పీకర్ గా ఉండేవారు. అప్పటినుంచి చంద్రబాబుకు నమ్మకమైన నేతగా ఉంటూ వచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి యనమల రామకృష్ణుడుకు మంత్రి పదవి దక్కేది. 2014లో ఎమ్మెల్సీగా ఉన్న అయ్యన్నపాత్రుడుకు మంత్రిగా అవకాశం ఇచ్చారు చంద్రబాబు. కానీ ఈసారి యనమల రామకృష్ణుడు కుమార్తె దివ్య ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. ఎమ్మెల్సీగా ఉన్న యనమల పదవీ విరమణ చేసిన కొనసాగింపు దక్కలేదు. అయితే తనకు పెద్దల సభకు వెళ్లాలని ఉందని యనమల రామకృష్ణుడు పలుమార్లు వెల్లడించిన నేపథ్యంలో ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ స్థానాలు ఆశిస్తున్న చాలామంది నేతలు ఇంకా ఉన్నారు. ప్రధానంగా పార్టీ కష్ట కాలంలో ఉన్న అధినేత చంద్రబాబు వెంట నడిచే నేతల్లో కంభంపాటి రామ్మోహన్ రావు ఒకరు. గతంలో ఆయనకు టిడిపి పలుమార్లు రాజ్యసభ పదవి ఇచ్చింది. ఈసారి కూడా ఆయన పదవిని కోరుకుంటున్నారు. మరోవైపు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ సైతం రాజ్యసభ రేసులో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సోషల్ మీడియా బాధ్యతను చూసేవారు విజయ్. అయితే వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని అయ్యన్నపాత్రుడు ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అయితే రాజ్యసభ పదవి ఆశిస్తున్నారు విజయ్. లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కావాలని కూడా చూస్తున్నారు. సో టీడీపీలో ఒక పదవి కోసం విపరీతమైన పోటీ కనిపిస్తుండడం విశేషం.

# బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జన సేన తీర్థం పుచ్చుకున్నా వైసిపి నేత తెన్నేటి జగ్జీవన్

తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి అని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్ సుమారు 100 మందికి పైగా అనుచరులతో కలిసి నేడు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జన సేన తీర్థం పుచ్చుకున్నారు. వారిని శాసన సభ్యులు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ఐదు సంవత్సరాల పాటు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, అటువంటి పార్టీని విడనాడి జనసేన పార్టీని ఎంచుకోవడం హర్షనీయం అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజలకు తీరని అన్యాయం చేసిన జగన్ కు ఎన్నికల ద్వారా ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. పార్టీలో చేరిన క్రొత్త వారందరూ కుటుంబ సభ్యులుగా మెలగాలని వారందరినీ సీనియర్ నాయకులు గౌరవంగా ఆహ్వానించాలని కోరారు. నేటి రాజకీయాలకు తలొగ్గి తాను ఎవొక్కరి పైన కక్షపూరిత చర్యలు చేయలేదని అటువంటి వారిని తాను దరిచేరనీయనని అన్నారు. తనపై విమర్శలు గుప్పిస్తున్న వారిని ఏనాడు తాను కించపరచలేదని, ఇప్పటికైనా వారు బిద్ది తెచ్చుకుని ప్రజల పక్షాన నిలబడి వారి అవసరాలను తన వద్ద ఉంచితే నియోజకవర్గ అభివృద్ధి చేసిన వారు అవుతారని అన్నారు.

# జంగారెడ్డిగూడెంలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత, విస్తృత స్థాయిలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాష్, ఎస్ఐ వీర ప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు పట్టణం లోని ప్రధాన వీధులు, రద్దీ ప్రాంతాలలో కాలి నడకన పర్యటించి భద్రతా పరిస్థితులను సమీక్షించారు. ట్రాఫిక్ అంతరాయాల నివారణ రోడ్లపై అడ్డ దిడ్డంగా వాహనాలు నిలపడం వల్ల పాదచారులకు, ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఏఎస్పీ గారు గుర్తించారు. రోడ్ల పక్కన వ్యాపారాలు చేసుకునే వారు సామాన్య ప్రజలకు ఆటంకం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు.దుకాణ దారులు, హోటల్ యజమానులు తమ వ్యాపార సామాగ్రిని రోడ్లపైకి రాకుండా చూసుకోవాలని, వినియోగదారుల వాహనాల పార్కింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేలా వ్యాపార సంస్థలు నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సంక్రాంతి తర్వాత గ్రామం తరలింపు

శ్రీకాకుళం, డిసెంబర్ 12 శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టు పనులు వేగవంతం అయ్యాయి. పునరావాస గ్రామాన్ని సంక్రాంతి తర్వాత తరలించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఆర్డీవో పనులను పరిశీలించి ఆలస్యంపై అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు మూలపేట పోర్ట్ నిర్మాణంపై కాంట్రాక్టు సంస్థ ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేసింది. ప్రకృతి వైపరీత్యాల కారణంగా గడువు పొడిగింపు కోరగా.. 2026 నవంబర్ 30 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం షరతు విధించింది.శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్ట్ నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి. అయితే మూలపేట పోర్టు పునరావాస గ్రామం తరలింపుపై క్లారిటీ వచ్చింది. సంక్రాంతి పండుగ తర్వాత నౌపడ పునరావాస కాలనీకి మూలపేట పోర్ట్ పునరావాస గ్రామాన్ని తరలించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. నౌపడలోని ఆర్అండ్ఆర్ కాలనీలో జరుగుతున్న పనులను ఆర్డీవో ఎం కృష్ణమూర్తి స్వయంగా పరిశీలించారు. పునరావాస పనుల్లో ఆలస్యం జరుగుతోందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్కూల్, పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాల విషయంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పనులు ఎప్పుడు మొదలుపెడతారని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు.స్కూల్, పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాల భవనాల పనులు ప్రారంభించడానికి ఎంత టైం కావాలని మండిపడ్డారు. వారం రోజుల్లోపు ఆర్అండ్ఆర్ కాలనీలో ఎట్టి పరిస్థితుల్లో అన్ని పనులు ప్రారంభం కావాలని ఆర్డీవో ఆదేశించారు. నౌపడలో కాలనీలో ఇంటింటికీ కుళాయి పాయింట్లతో పాటుగా జనాలకు అవసరమైన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో ఎం కృష్ణమూర్తి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామకృష్ణకు సూచించారు. మూలపేటలో ఉంటున్న 75 మంది నిరుపేదలను గుర్తించామని.. వారందరికీ ఉచితంగా ఇంటి నిర్మాణ సామగ్రి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేకాదు పునరావాస కాలనీలో నాలుగు చెరువులను అభివృద్ధి చేస్తామన్నారు. కాలనీ వాసుల కోసం నౌపడలో శ్మశానవాటిక పనులు కూడా త్వరలోనే చేపడతామన్నారు ఆర్డీవో కృష్ణమూర్తి.మూలపేట పోర్టు నిర్మాణంలో జాప్యంపై కాంట్రాక్టు సంస్థ మరి కొన్ని రోజులు గడువు కోరింది. తాము పోర్టు నిర్మాణాన్ని అనుకున్న సమయానికి పూర్తి చేయలేకపోవడానికి ప్రకృతి వైపరీత్యాలను కారణంగా చూపింది. తుఫాన్లు, ఎడతెరిపిలేని వర్షాలు తమ పనులకు ఆటంకం కలిగించాయని సంస్థ పేర్కొంది. అందుకే మూలపేట పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి తమకు అదనంగా 409 రోజుల సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని పరిశీలించి, కాంట్రాక్టు సంస్థకు గడువు పొడిగించడానికి అంగీకరించింది. అయితే, పోర్టు నిర్మాణాన్ని తప్పనిసరిగా 2026 నవంబరు 30 నాటికి పూర్తి చేయాలని షరతు విధించింది. నిర్మాణంలో జరిగిన జాప్యం వల్ల పెరిగిన అదనపు ఖర్చులను తాము భరించబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాదు ఈ పోర్ట్ నిర్మాణ పనుల్ని మరింత వేగవంతం చేశారు.. వీలైనంత త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఇటీవల మంత్రి అచ్చెన్నాయుడు పోర్టు పనుల్ని పరిశీలించారు.

త్వరలో ట్రయిల్ రన్

శ్రీకాకుళం జిల్లాలో కీలకమైన మూలపేట పోర్ట్ పనులు వేగవంతం అయ్యాయి. పోర్ట్ నిర్మాణంలో కీలకమైన వాటర్ బ్రేక్ తొలి దశ పూర్తయింది. 2,300 మీటర్ల సౌత్ వాటర్ బ్రేక్ వాల్, 580 మీటర్ల నార్త్ వాటర్ బ్రేక్ వాల్ నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం కొండ రాళ్లు, ఇండో పార్ట్స్ అమరిక పనులు జరుగుతున్నాయి. షిప్‌లు నిలిపే బెర్తుల నిర్మాణం కూడా వేగంగా సాగుతోంది. పోర్ట్ నిర్మాణంలో భాగంగా, బెర్త్‌ల వద్ద కాలువలు తవ్వడానికి రోజుకు 30 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని మూడు డ్రెడ్జింగ్ యంత్రాలతో తొలగిస్తున్నారు. త్వరలోనే అత్యాధునిక డ్రెడ్జర్లను విదేశాల నుంచి తీసుకురానున్నారు. ఈ డ్రెడ్జర్లు మరింత వేగంగా, సమర్థవంతంగా మట్టిని తొలగించడంలో సహాయపడతాయి.షిప్‌లు నిలిపే బెర్తుల నిర్మాణ పనులు ఊపందుకున్నాయి.. ప్రస్తుతం పైలింగ్ దశ నుంచి బీమ్స్ దశకు వచ్చింది. పిల్లర్లను నాలుగు బెర్తుల్లో 64 మీటర్ల లోతు నుంచి ఏర్పాటు చేశారు. తూర్పు వైపున మూడు జనరల్ బెర్తులు, పశ్చిమాన ఒక కోల్ బెర్త్ నిర్మించనున్నారు. ఇప్పటికే రెండు జనరల్ బెర్తుల పనులు దాదాపు పూర్తయ్యాయి. అంతేకాదు కోల్ బెర్త్ పైలింగ్ పనులు ఇటీవల ప్రారంభమయ్యాయి. ఈ పోర్ట్ నిర్మాణం పూర్తయితే, శ్రీకాకుళం జిల్లాకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుంది.కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో మూలపేట పోర్టు నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఇటీవల మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పోర్ట్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. పోర్టు నిర్మాణంలో 60 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. అనుకున్న సమయానికి పోర్టును అందుబాటులోకి తీసుకొస్తామని చెబుతున్నారు. పోర్టుకు వెళ్లే రోడ్డు నిర్మాణంపై కూడా ఫోకస్ పెట్టారు.. ఈ మేరకు అక్కడ గ్రావెల్ పనులు పూర్తయ్యాయి. నౌపడలో ఒక ఫ్లైఓవర్, క్రీక్ దగ్గరకు దారిని ఏర్పాటు చేయాల్సి ఉంది. మూలపేట పోర్టు నుంచి రైల్వే ట్రాక్ లైన్ కోసం మట్టి చదును చేసే పనులు స్పీడ్ అందుకున్నాయి. కూర్మనాథపురం, యామలపేట, పోతునాయుడుపేట, కోటపాడు గ్రామాల్లో ఈ పనులు జరుగుతున్నాయి. నౌపడలో విద్యుత్ సౌకర్యం కోసం స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. పోర్టుకు సంబంధించిన పరిపాలన భవనాలు, నాలుగు పెద్ద గోదాముల నిర్మాణం ప్రారంభమైంది. త్వరలో ట్రయల్ రన్ నిర్వహించాలని భావిస్తున్నారు.

# లోయలో పడిన ప్రైవేటు బస్సు.. 15 మంది మృతి!





చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 15 మంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళ్తున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

# డీఎస్పీనే హనీ ట్రాప్ దిగితే...

రాయ్ పూర్, డిసెంబర్ 12, చట్టాన్ని రక్షించాల్సిన చేతులే అక్రమాలకు తెరలేపితే? సమాజంలో గౌరవప్రదమైన హోదాలో ఉన్నవారే 'హనీ ట్రాప్' వంటి వ్యూహాలతో అమాయకులను దోచుకుంటే? ఛత్తీస్‌గఢ్‌లో వెలుగుచూసిన ఒక ఘటన ఇప్పుడు పోలీసు శాఖ ప్రతిష్టనే ప్రశ్నార్థకం చేస్తోంది. దంతెవాడ డీఎస్పీ కల్పనా వర్మ తనను ప్రేమ పేరుతో మోసగించి, కోట్ల రూపాయలు కొల్లగొట్టారంటూ రాయ్‌పూర్‌కు చెందిన ఒక ప్రముఖ హోటల్ యజమాని చేసిన ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.రాయ్‌పూర్‌కు చెందిన హోటల్ వ్యాపారి దీపక్ టాండన్ కు 2021 లో డీఎస్పీ కల్పనా వర్మతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా సాన్నిహిత్యంగా, ఆపై ప్రేమగా మారింది. నాలుగేళ్లుగా వీళ్లిద్దరూ రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. దీపక్ టాండన్‌కు అప్పటికే వివాహమైందన్న విషయం కల్పనకు తెలిసినప్పటికీ, ఆమె ఈ బంధాన్ని కొనసాగించింది. అయితే, ఈ బంధం వెనుక ప్రేమ కంటే ఆర్థిక అవసరాలే ఎక్కువని దీపక్ ఆరోపిస్తున్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో కల్పన కోరికలు తీర్చడానికి తాను దాదాపు రూ. 2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు ఆయన వాపోయారు.డీఎస్పీ కల్పన డిమాండ్ల చిట్టా వింటే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. డైమండ్ రింగ్, ఖరీదైన బంగారు హారాలు, బ్రాస్‌లెట్, ఇన్నోవా కారు వంటి విలాసవంతమైన బహుమతులను ఆమె దీపక్ నుండి పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడితో ఆగకుండా, రాయ్‌పూర్‌లోని వీఐపీ రోడ్‌లో దీపక్ టాండన్ పేరు మీద ఉన్న ఒక హోటల్‌ను వ్యూహాత్మకంగా తన సొంతం చేసుకున్నారు. మొదట ఆ హోటల్‌ను తన సోదరుడి పేరు మీదకు, ఆ తర్వాత తన పేరు మీదకు మార్పించుకున్నారు. కేవలం ఈ రిజిస్ట్రేషన్ ఖర్చుల కోసమే దీపక్ రూ. 30 లక్షలు వెచ్చించడం గమనార్హం.వ్యాపారంలో ఒడిదుడుకులు సహజం. ఎప్పుడైతే దీపక్ తన ఆర్థిక పరిస్థితి బాగోలేదని, ఇకపై డబ్బు ఇవ్వలేనని చెప్పారో, అప్పుడే కథ అడ్డం తిరిగింది. అప్పటి వరకు ప్రేమను నటించిన డీఎస్పీ, ఒక్కసారిగా ప్లేట్ ఫిరాయించారు. తన భార్యకు విడాకులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో పాటు, డబ్బు ఇవ్వకపోతే తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టారని దీపక్ ఆవేదన వ్యక్తం చేశారు. విసిగిపోయిన దీపక్, తన వద్ద ఉన్న వాట్సాప్ చాటింగ్ స్క్రీన్ షాట్లు, వివిధ ప్రాంతాల్లో ఇద్దరూ కలిసి ఉన్న సీసీటీవీ ఫుటేజీలను సాక్ష్యాలుగా సమర్పించి పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.సాధారణంగా ఆన్‌లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చేసే 'హనీ ట్రాప్' మోసాలను మనం చూస్తుంటాం. కానీ, ఒక బాధ్యతాయుతమైన పదవిలో, అదీ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన డీఎస్పీ స్థాయి అధికారిణిపై ఇలాంటి ఆరోపణలు రావడం సమాజం ఎటు పోతోందనే ప్రశ్నకు అద్దం పడుతోంది. ఒక సామాన్యుడు తప్పు చేస్తే చట్టం శిక్షిస్తుంది. కానీ, చట్టాన్ని చేతిలో ఉంచుకున్న అధికారిణి, తన హోదాను అడ్డం పెట్టుకుని ఒక వ్యక్తిని మానసికంగా, ఆర్థికంగా దోచుకోవడం అధికార దుర్వినియోగానికి పరాకాష్ట. పోలీసులంటే భయం, భక్తి ఉండాలి. కానీ ఇలాంటి ఘటనలు పోలీసు వ్యవస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని సన్నగిలేలా చేస్తాయి. వివాహితుడని తెలిసి కూడా సంబంధం కొనసాగించడం, ఆపై ఆస్తుల కోసం బెదిరించడం నైతిక పతనాన్ని సూచిస్తోంది.అయితే డీఎస్పీ కల్పనా వర్మ ఈ ఆరోపణలను పూర్తిగా ఖండించారు. ఇదంతా తన ప్రతిష్టను దిగజార్చడానికి జరుగుతున్న కుట్ర అని ఆమె అంటున్నారు. నిజానిజాలు పోలీసు విచారణలో తేలాల్సి ఉంది. డబ్బు, విలాసాల కోసం ఎంతటి స్థాయివారైనా అడ్డదారులు తొక్కుతున్నారడానికి ఈ ఘటన ఒక ఉదాహరణ. విచారణ నిష్పక్షపాతంగా జరిగి, తప్పు ఎవరు చేసినా శిక్ష పడితేనే వ్యవస్థపై ప్రజలకు నమ్మకం మిగులుతుంది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ పోలీసు శాఖ ఈ కేసును సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతోంది.

# మామను చంపిన అల్లుడు

సంగారెడ్డి అమీన్ పూర్ లో దారుణం చోటుచేసుకుంది. భార్యను కాపురానికి పంపడం లేదని మామను అల్లుడు హత్య చేసాడు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడలో మామ చిత్తారి చంద్రయ్యను(58) కత్తి తో అల్లుడు అల్లుడు కడావత్ రమేష్ పొడిచాడు. చంద్రయ్య మృతి చెందాడు. అల్లుడు కూతురుతో తరుచూ గొడవ పడుతుండడంతో కూతురు పుట్టింటి వద్దనే ఉంటున్నాడు. భార్యను కాపురాని కి పంపడం లేదని మద్యం మత్తులో మామ చంద్రయ్య పై అల్లుడు రమేష్ కత్తితో దాడి చేసాడు. చంద్రయ్య కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అమీన్ పూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చంద్రయ్య హత్యలో కొన్ని విషయాలు వెలుగు లోకి వచ్చాయి. నిందితుడు రమేష్ తన కన్న కూతురితో అసభ్యంగా ప్రవర్తించడంతో తల్లి లక్ష్మి పిల్లలు, తండ్రి చందరయ్య ఇంటికి వచ్చేసారు. దీంతో తరచూ భార్య, అత్తింటి వారితో నిందితుడు రమేష్ అలియాస్ రామకృష్ణ గొడవ పడుతున్నాడు. ఈ నేపధ్యంలోనే గురువారం రాత్రి మామ చంద్రయ్యను కత్తితో పొడిచి హత్య చేసాడు. హత్య చేసిన సమయంలో కుటుంబ సభ్యులు గొడవను ఆపుదామని వస్తుంటే అందరినీ చంపేస్తానని బెదిరించాడు.

# ఒకే చోట రెండు వైన్ షాపులు స్థానికుల మండిపాటు

సికింద్రాబాద్ ఒకే చోట రెండు మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి తమ రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలు ధర్నా చేపట్టారు. మద్యం దుకాణాల ముందు నిలబడి ఎక్సైజ్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బేగంపేట్ లో శ్యామ్ లాల్ బిల్డింగ్ సమీపంలో ఏర్పాటు చేసిన దుకాణాలకు వ్యతిరేకంగా శ్యామ్ లాల్ బిల్డింగ్ వెల్ఫేర్ అసోసియేషన్, విజయ్ గణపతి టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ 7కాలనీలకు వెళ్లేందుకు ఉన్న ప్రధాన రహదారి ఇది అని ఈ రహదారి ప్రారంభంలోనే ఇరు వైపులా రెండు మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి స్వాగతం పలుకుతున్నట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి కనీసం పార్కింగ్ స్థలం కూడా లేదని ఐనా అనుమతులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మద్యం దుకాణానికి అనుమతి ఇచ్చిన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బస్ స్టాప్ కు వెళ్లాలన్నా, బస్ స్టాప్ నుండి ఇళ్లకు వెళ్లాలన్న మహిళలు, పిల్లలు, పెద్దలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం కోసం శాంతి యుతంగా ఈ కార్యక్రమం చేయడం జరిగిందని, అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని మద్యం దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుండా మరింత ఉదృతంగా ఉద్యమాన్ని చెప్పాట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పోలీసుల అదుపులో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురి

## బర్డ్ పార్టీలో మద్యం బాటిళ్లు స్వాధీనం

రంగారెడ్డి ఏపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ భార్య మాధురి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి ఫామ్ హౌస్ లో వైసిపి నాయకులతో పార్టీ నిర్వహించారు. అనుమతి లేకుండా మద్యం సేవించి బర్త్ డే పార్టీ నిర్వహించుకున్నారు.ఈ బర్త్ డే పార్టీలో మద్యం బాటిళ్లు హుక్కా వంటి ఇతరత్రా ఇతర ధర సంబంధించిన మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని సమాచారం. పోలీసులు, ఎస్ఓటీ బృందాలు సంయుక్తంగా పార్టీ జరుపుకొంటున్న ఫామ్ హౌస్ పై దాడులు నిర్వహించి.. పార్టీని భగ్నం చేశారు. వారి నుంచి భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు.

# చింతూరు ఘటనపై మంత్రి లోకేష్ సంతాపం

అమరావతి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు–మారేడుమిల్లి ఘాట్ రోడ్డు రాజుగారిమెట్ట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు వ్యక్తులు మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందని మంత్రి లోకేష్ అన్నారు. ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలో పడటంతో దుర్మరణం పాలవడం బాధాకరం. గాయపడిన వారికి అవసరమైన వైద్యాన్ని అందించాలని అధికారులను ఆదేశించాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు.

## అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం 15 మంది మృతి...!

చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో తెల్లవారుజామున విషాదం చోటుచేసుకుంది. చిత్తూరుకు చెందిన ఓ ప్రైవేటు బస్సు ఘాట్ రోడ్డులో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ భయంకర ప్రమాదంలో సుమారు 15 మంది మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం.చింతూరు నుంచి మారేడుమిల్లి దిశగా ప్రయాణిస్తున్న బస్సు, ఘాట్‌రోడ్డులో వంకర తిరుగులో నియంత్రణ కోల్పోయి లోయకు దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో పూర్తిగా ప్రయాణికులే ఉండటం వల్ల మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.సంఘటనాస్థలిలో రోదనలు, అల్లకల్లోలం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు కలిసి రక్షణ చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడినవారిని సమీప ఆసుపత్రులకు తరలిస్తున్నారు.భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళ్లే మార్గంలో ఈ ప్రమాదం జరిగింది.

# ట్రాఫిక్ సమస్యల తెలుసుకునేందుకు ఎస్పీ పర్యటన

ఏలూరు నగరంలో ట్రాఫిక్ సమస్యలను తెలుసుకునేందుకు ఏలూరు జిల్లా ఎస్పీ గురువారం రాత్రి స్వయంగా రోడ్లపై నడుచుకుంటూ వెళ్తూ ట్రాఫిక్ సమస్యలను తెలుసుకున్నారు. నగరంలో ఉన్న రద్దీ ప్రాంతాలైన ఆర్ఆర్ పేట ఫైర్ స్టేషన్ కొత్త బస్టాండ్ ప్రాంతాలలో ఆయన నడుచుకుంటూ తిరుగుతూ ట్రాఫిక్ సమస్యలను తెలుసుకున్నారు.

ఫుట్ పాత్లపై ఉన్న వ్యాపారస్తులను సైతం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలను సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు

## చింతూరు ఘటనపై సీఎంగ్ర్భ్ఞాంతి

అమరావతి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్ లో బస్సు ప్రమాదంపై సిఎం చంద్రబాబుగ్ర్భ్ఞాంతి వ్యక్తం చేసారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న యాత్రికుల ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సిఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేసారు. బస్సు ప్రమాదం,క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు.బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని...పలువురు మృతి చెందగా...గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు తెలిపారు. యపడిన వారిని మెరుగైన వైద్య చికిత్స కోసం ఇతర ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు తెలిపారు.

ఉన్నతాధికారులు తక్షణం ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అన్నారు.

## సింగరేణి కార్యాలయం ముందు ఉద్రిక్తత బీజేపీ శ్రేణులకు పోలీస్ లకి మధ్య తోపులాట

హైదరాబాద్ లకిడికాపూల్ లోని సింగరేణి కేంద్ర కార్యాలయం ముందు ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ నేతలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, బీజేపీ శ్రేణులని పోలీసులు అరెస్ట్ చేసారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మమ్మలని అడ్డుకోవడం రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనమని మహేశ్వరరెడ్డి ఆరోపించారు. అక్రమ అరెస్ట్ లని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుంది.. ఐదు నిముషాల మ్యాచ్ కోసం వందల కోట్ల ప్రజా ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాని వెనకి తీసుకోవాలి. ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పోరాటం చేస్తుంది. ఈ విషయం పై చర్చించేందుకు మేము సిద్ధం. ఆరోపణలు అవాస్తమని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా. రేవంత్ సర్కార్ కి అవినీతి ఆరోపణల పై చర్చించే దమ్ముందా అని అయన అన్నారు.

# అఖండ తాండవం కాదు..
# సాదాసీదా తాండవం

హైదరాబాద్, డిసెంబర్ 12, కరోనా కాలంలో విడుదలైన 'అఖండ' బాక్స్ ఆఫీస్ దగ్గర భారీ విజయం సాధించడంతో సీక్వెల్ పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అఖండ సినిమా ఓటీటీలోకి, టీవీ ఛానెల్స్ లోకి వచ్చిన తర్వాత హిందీ ప్రేక్షకుల నుంచి కూడా భారీ ఆదరణ దక్కించుకుంది. దీంతో మన తెలుగు మేకర్స్ మొదలుపెట్టిన ప్యాన్ ఇండియా ట్రెండ్ లో ఇది కూడా జాయిన్ అయింది. గత వారమే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ మనీ అడ్డంకుల వల్ల వాయిదా పడి డిసెంబర్ 12 న రిలీజ్ అయింది. ఈ సీక్వెల్ తో దర్శకుడు బోయపాటి ప్రేక్షకులను మెప్పించాడా? బాలయ్య ? బోయపాటి హిట్ కాంబినేషన్ ను కొనసాగించాడా అనేది రివ్యూ లో చూద్దాం.మురళికృష్ణ(బాలకృష్ణ) కూతురైన జనని ని కాపాడిన తర్వాత తను ఎప్పుడు ఆపదలో ఉన్నా, తనను తలుచుకున్న వెంటనే క్షణాల్లో తన ముందు ఉంటానని అఖండ హామీ ఇవ్వడంతో మొదటి భాగం ముగుస్తుంది. అది జరిగిన షుమారు 15 ఏళ్ల తర్వాత అఖండ 2: తాండవం కథ మొదలవుతుంది. మురళికృష్ణ కుమార్తె జనని(హర్షాలి మల్హోత్రా) డీఆర్డీఓలో ట్రైనీ గా చేరుతుంది. తన టీమ్ తో కలిసి కఠినమైన వాతావరణ పరిస్థితుల్లో పనిచేసే సైనికులకు ఉపయోగపడే ఒక ప్రాజెక్ట్ లో రీసెర్చ్ చేస్తూ ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ కు మెంటార్ సంయుక్త మీనన్.అదే సమయంలో రాజకీయంగా ఎదగాలనే ఆశలతో ఉన్న ఠాకూర్(కబీర్ దుహాన్ సింగ్) భారతదేశాన్ని నాశనం చేయాలని కుట్రలు చేసే విదేశీ శక్తులతో కలిసి మహాకుంభమేళాలో భక్తులకు సోకేలా ఒక బయో వైరస్ ను నదిలో కలపాలని, కరోనా వైరస్ తరహాలో దేశం అల్లకల్లోలం అవుతుంది కాబట్టి ఆ ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందని, దాని సహాయంతో ప్రభుత్వాన్ని కూలదోయాలని ప్లాన్ చేస్తాడు. అలాగే కుంభమేళాలో వైరస్ నదిలో కలుపుతారు. దీంతో భారతదేశంలో హెల్త్ ఎమర్జెన్సీ వస్తుంది. ఈ వైరస్ కు యాంటీ డోట్ గా జనని టీమ్ కనిపెట్టిన వ్యాక్సిన్ పని చేస్తుందని తెలియడంతో ఠాకూర్ జనని టీమ్ అందరినీ చంపి ఆ యాంటి డోట్ దక్కించుకునే ప్రయత్నం చేస్తాడు ఠాకూర్. దీంతో జనని ఆపదలో పడుతుంది. అఖండ ఆగమనం తప్పనిసరి అవుతుంది. ఈ కొత్త బయో వైరస్ ను భారతీయులు అడ్డుకోగలిగారా? జనని ప్రాణాలను, అలాగే భారతదేశాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తున్న వారిని అఖండ అడ్డుకున్నాడా అనేది మిగతా కథ. కథలోనే మరో లేయర్ గా క్షుద్ర పూజలు చేసే నేత్ర(ఆది పినిశెట్టి ) ఏ రకంగా అఖండను అడ్డుకునే ప్రయత్నం చేశాడు అనే అంశాలు సినిమాలో చూడాలి.అఖండ సినిమాలో మురళి కృష్ణ పాత్ర ఫస్ట్ హాఫ్ అంతా కవర్ చేస్తే టైటిల్ రోల్ అయిన అఘోర పాత్ర ఇంటర్వెల్ కు కాసేపు ముందు మాత్రమే ఎంట్రీ ఇచ్చి షాక్ ఇస్తుంది. సెకండ్ హాఫ్ అంతా ప్రేక్షకులకు ఒక హై ఇస్తుంది. అంచనాలు కూడా ఎక్కువగా లేకపోవడం కూడా ఆ సినిమాకు ప్లస్ అయింది. ఇక్కడ సీక్వెల్ దగ్గరికి వచ్చేసరికి కథను కొనసాగించడం, ప్యాన్ ఇండియా ఫిల్మ్ గా మలిచే ప్రయత్నంలో సాగదీతకు గురయింది. మొదటి అరగంటను మినహాయిస్తే మురళికృష్ణ పాత్ర పూర్తిగా వీక్ అయింది. ఉన్న కాసేపు బాగానే ఉన్నా తర్వాత మాత్రం ఆ పాత్రను పూర్తిగా పక్కన పెట్టారు. ఇక బయో వైరస్, దాని చుట్టూ జరిగే సంఘటనలు కూడా ఎమోషనల్ గా ప్రేక్షకులను కదిలించలేకపోయాయి. ఇక డివోషనల్ ఎలిమెంట్స్ కథకు తగినట్టు కాకుండా ప్రెజెంట్ సినిమాల ట్రెండ్ అయిన సనాతన ధర్మం, హిందూ మతం ఎలివేషన్స్ కోవలో కొంత మేరకు అతి చేసినట్టు అనిపించింది కానీ సహజంగా అనిపించలేదు. అలా అని అన్నీ నీరసంగా ఏమీ లేవు. హనుమాన్ ఎపిసోడ్, శివుడి ఎపిసోడ్, ఆది పినిశెట్టి తో ఫైట్ ఎపిసోడ్ లాంటి యాక్షన్ సీక్వెన్సులు అద్భుతంగా కుదిరాయి.ఎప్పటిలాగే బాలయ్య తనకు మాత్రమే సాధ్యమైన స్క్రీన్ ప్రెజెన్స్ తో, డైలాగ్స్ తో మెప్పించాడు. కానీ అఖండ మొదటి భాగంలో డైలాగ్స్ అన్నీ సీన్ కు సిట్యుయేషన్ అవసరమైన స్థాయిలో ఉంటే ఇక్కడ మాత్రం తాండవం టైటిల్ కు తగ్గట్టుగా ఎక్కువయ్యాయి. ప్రధాని పాత్రలో నటించిన సర్వదమన్ బెనర్జీ పాత్ర లెంగ్త్ ఎక్కువైనట్టు అనిపించింది. ప్రధాని పదవిలో ఉన్న వ్యక్తి అన్ని సీన్లలో కన్పించడం, ఊరికే రాయలసీమకు రావడం, కుదిరనప్పుడల్లా స్క్రీన్ పై కనిపించి డైలాగ్స్ చెప్పడం ప్రధాని పాత్ర ఔచిత్యాన్ని దెబ్బతీసింది. ఓవరాల్ గా చూసుకుంటే బాలయ్య అభిమానులకు, బాలయ్య స్టైలు మాస్ ప్రేక్షకులకు ఓకే అనిపిస్తుంది కానీ సాధారణ ప్రేక్షకులకు మాత్రం సాగదీసినట్టు, ప్యాన్ ఇండియా అంశాలు అనవసరంగా చొప్పించినట్టు అన్పిస్తుంది. ఈ సినిమాలో బాలయ్య తర్వాత హైలైట్ ఏంటి అని అడిగితే తమన్ పేరే చెప్పాలి. కొన్ని సీన్లలో నేపథ్య సంగీతం లౌడ్ గా అనిపించింది కానీ ఓవరాల్ గా చూసుకుంటే ఈ సినిమాకు బలంగా నిలిచింది తమన్ సంగీతమే. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్సులలో తమన్ చెలరేగిపోయాడు. పాటలు ఒకే. సినిమాటోగ్రఫీ కూడా సినిమాకు తగ్గట్టు రిచ్ గా ఉంది. యాక్షన్ సీక్వెన్సులు ఓవర్ అనిపించినా కానీ బాగున్నాయి. సినిమాలో డైలాగ్స్ కొన్ని బాగున్నాయి కానీ అఖండ స్థాయిని అందుకోలేకపోయాయి.కొన్ని పాత్రలు బాలయ్య కోసమే పుడతాయా అన్నట్టు ఉంటాయి. ఆ పాత్రలు బాలయ్య తప్ప మరొకరు చేయలేరు అని చెప్పడం కూడా అతిశయోక్తేమీ కాదు. తన ఇమేజ్ కు తగ్గట్టే బాలయ్య అటు మురళికృష్ణగా ఇటు అఖండగా చెలరేగిపోయాడు. అలవోకగా డైలాగులు చెప్పుకుంటూ పోయాడు. కబీర్ దుహాన్ సింగ్ పాత్ర పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదు, రొటీన్ గా ఉంది. ఆది పినిశెట్టి తాంత్రికుడి పాత్ర బాగుంది. సంయుక్త మీనన్ పాత్ర అటు హీరోయిన్ కాదు ఇటు ప్రధాన పాత్ర కాదు అన్నట్టుగా ఉంది. హర్షాలి మల్హోత్రాకు మంచి పాత్రే దక్కింది. పెద్దగా ఎమోషన్స్ ను పలికించలేకపోవడం వల్లో ఏమో కానీ బార్బీ డాల్ ను ను తలపించింది.

? సినిమాలో బాగోలేనివి ఇవీ..

1. బయోవైరస్, చైనా విలన్ చుట్టూ కథను నడిపించడం
2. ఎమోషనల్ కనెక్ట్ లేకపోవడం
3. కొన్ని పార్షన్స్ సాగదీసినట్టు అనిపించడం

? ఇందులో ఏం బాగున్నాయో తెలుసా?

1. బాలయ్య నటన
2. తమన్ సంగీతం
3. యాక్షన్ ఎపిసోడ్స్

ఫైనల్ వర్డ్: సాదాసీదా తాండవం

# శ్రవణ్ సాయి కేసులో ఏం జరిగింది

హైదరాబాద్, డిసెంబర్ 12, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంగళవారం నుంచి కాకాని శ్రవణ్ సాయి (19) ఘటన తీవ్రస్థాయిలో సంచలనం కలిగిస్తోంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన శ్రావణ్ సాయి హైదరాబాదులోని మేడ్చల్ జిల్లా మైసమ్మగూడలో సెయింట్ పీటర్ ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ చదువుతున్నాడు.శ్రావణ్ సాయి మంగళవారం తన ప్రియురాలు ఇంటికి వెళ్లిన కొద్ది గంటలకే హైదరాబాదు నగరంలో అనుమానాస్పద స్థితిలో మరణించినట్టు తెలుస్తోంది. అతడి ప్రియురాలి కుటుంబ సభ్యులు కొట్టి చంపారని మీడియాలో వార్తలు వస్తున్నాయి. శ్రవణ్ ను నిర్బంధించారని.. అతనిపై దారుణంగా దాడి చేశారని.. అందువల్లే అతడు చనిపోయాడని శ్రావణ్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆ యువతితో ఉన్న అనుబంధం రెండు కుటుంబాలకు తెలుసని.. వారిద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని రెండు కుటుంబాలకు చెందిన సభ్యులు వ్యతిరేకించాలని పోలీసులు అంటున్నారు.శ్రవణ్ కుత్బుల్లాపూర్ లోని ఓ భవనంలో అద్దెకు ఉంటున్నాడు. శ్రవణ్ పదో తరగతి కూకట్పల్లిలోని ప్రగతి నగర్ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో శ్రావణ్ చదువుకున్నాడు. అతడు పాఠశాలలో చదువుకుంటున్నప్పుడు ఆ బాలిక కూడా అక్కడే చదువుకునేది. ఆ బాలిక అమీన్పూర్ పట్టణంలోని బీరంగూడ సృజన లక్ష్మీ నగర్ లో నివాసం ఉండేది. పదవ తరగతి చదువుతున్నప్పుడే వారిద్దరి మధ్య స్నేహం మొదలైంది. అది కాస్త ప్రేమగా మారింది. వాస్తవానికి వారిద్దరూ బీటెక్ వేరువేరు కాలేజీల్లో చదువుతున్నప్పటికీ.. తరచుగా కలుసుకునేవారని తెలుస్తోంది.ఇరు కుటుంబాల వారికి వారిద్దరి మధ్య అనుబంధం తెలుసు కాబట్టి.. శ్రవణ్ ను అమ్మాయి తరఫున బంధువులు హెచ్చరించారు. ఇద్దరు దూరం పాటించాలని సూచించారు. అయితే మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో శ్రావణ్ ఆ అమ్మాయి ఇంటికి వెళ్ళాడు. అక్కడ గొడవ జరిగింది. గొడవ జరుగుతున్నప్పుడు ఆ అమ్మాయి చేయి విరిగిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆ అమ్మాయి కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించాలని తెలుస్తోంది. ప్రస్తుతం ఆస్పత్రిలో ఆ యువతి చికిత్స పొందుతోంది.

# వివాదంలో దువ్వాడ శ్రీనివాస్ జంట



హైదరాబాద్, డిసెంబర్ 12, లుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట మరోసారి వార్తల్లోకి ఎక్కారు. మాధురి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన పార్టీపై పోలీసులు దాడి చేశారని సమాచారం. అనుమతి లేకుండా మద్యం, హుక్కా పరికరాలతో పార్టీ చేసుకుంటున్నారనే సమాచారంతో ఈ ఆకస్మిక తనిఖీ జరిగిందని తెలుస్తోంది. ఈ ఘటనతో వీరిద్దరూ పోలీసుల అదుపులోకి వెళ్లినట్లు సమాచారం.తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట గురించి తెలియని వారుండరు. ఇక తాజాగా దివ్వెల మాధురి బిగ్‌బాస్ షోలో పాల్గొని, తన పాపులారిటీని మరింత పెంచుకుంది. ఈ లవ్‌బర్డ్స్ గురించి నిత్యం ఏదో వార్త వస్తూనే ఉంటుంది. ఈక్రమంలో తాజాగా దువ్వాడ శ్రీనివాస్ , మాధురిలు వివాదంలో చిక్కుకున్నారు. ఈ జంటను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మాధురి బర్త్‌డే సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో పార్టీ నిర్వహించి... అనుమతి లేకుండా మద్యం తీసుకుంటున్నారనే సమాచారంతో.. ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి, వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.డిసెంబర్ 12న దివ్వెల మాధురి పుట్టిన రోజు సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో దువ్వాడ శ్రీనివాస్ గురువారం రాత్రి పార్టీ నిర్వహించారని తెలుస్తోంది. అయితే ఈ పార్టీకి ఎలాంటి అనుమతి లేదని సమాచారం. అలానే పార్టీలో మద్యంతో పాటు మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పార్టీ గురించి స్థానిక పోలీసులకు, ఎస్ఓటీ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఫామ్‌హౌస్‌పై సంయుక్తంగా దాడి చేసి బర్త్‌డే పార్టీని భగ్నం చేశారు. ఎలాంటి అనుమతి లేని 10 విదేశీ మద్యం బాటిళ్లు, ఏడు హుక్కా పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురిలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.దువ్వాడ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో సభ్యుడిగా (ఎమ్మెల్సీగా) పనిచేస్తున్నారు. 2024లో ఆయన తన కుటుంబాన్ని విడిచిపెట్టి దివ్వెల మాధురితో కలిసి ఉంటున్నారు. టెక్కలిలోని దువ్వాడ నివాసం ముందు ఆయన భార్యాపిల్లలు ధర్నా చేయడంతో ఈ జంట వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇక అప్పటి నుంచి వీరిద్దరూ ఓపెన్‌గా తమ బంధం గురించి మాట్లాడుతున్నారు. బయట ఫంక్షన్లు, కార్యక్రమాలకు జంటగా కలిసే వెళ్తున్నారు.ఇదిలా ఉంటే.. బిగ్‌బాస్ 9 తెలుగుకి దివ్వెల మాధురి వైల్డ్‌కార్డ్ ఎంట్రీగా వెళ్లింది. ముచ్చటగా మూడు వారాల పాటు హౌస్‌లో ఉంది దివ్వెల మాధురి. మొదటి వారం ఆమెని ఎవరూ నామినేట్ చేయలేదు. ఇక రెండో వారం తనే తనూజతో డైరెక్ట్ నామినేషన్ చేయించుకొని, బిగ్‌బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయి బయటికొచ్చేసింది. శివాజీకి ఇచ్చిన ఇంటర్వ్యూ, మరో యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూ తెగ వైరల్ అయ్యాయి.

# బీహార్ లో ఎయిడ్స్ కలకలం

పాట్నా, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్) సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం మనదేశంలో హెచ్ఐవి అధికంగా ఉండేది. సురక్షితం కానీ శృంగారంలో పాల్గొనడం వల్ల చాలామంది హెచ్ఐవి బారిన పడేవారు. ఈ వ్యాధి వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అప్పట్లో ఐక్యరాజ్యసమితి హెచ్ఐవి మీద యుద్ధం ప్రకటించడంతో హెచ్ఐవి తగ్గుముఖం పట్టింది. ఇప్పటికి కూడా ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రాంతాలలో హెచ్ఐవి కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఇక మనదేశంలో చూసుకుంటే హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పడుతూనే ఉన్నప్పటికీ.. ఒక రాష్ట్రంలో మాత్రం రికార్డు స్థాయిలో హెచ్ఐవి కేసులు నమోదయ్యాయి.సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఓ పోస్ట్ ప్రకారం.. మన దేశంలోని బీహార్ రాష్ట్రంలో ఓ జిల్లాలో 7,400 హెచ్ఐవి కేసులు నమోదయ్యాయి. ఇందులో 400 మంది చిన్నారులు కూడా ఉండడం విశేషం. 7400 హెచ్ఐవి బాధితులలో 3,544 మంది మహిళలు, 2,733 మంది పురుషులు ఉన్నారు. సోషల్ మీడియాలో దీనికి సంబంధించిన పోస్ట్ విపరీతంగా సర్కులేట్ అవుతున్న నేపథ్యంలో రకరకాల చర్చలు మొదలయ్యాయి.. కొందరేమో ఒక మత ఆచారం ప్రకారం బీహార్ రాష్ట్రంలో నుదుటిమీద కత్తితో ఘాటు పెట్టుకుంటారని.. దీనివల్ల హెచ్ఐవి వ్యాప్తి చెంది ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మరికొందరేమో ఈ వీడియో ఉత్తర ప్రదేశ్ లో తీసిందని.. దానిని అనవసరంగా బీహార్ రాష్ట్రానికి ఆపాదిస్తున్నారని వివరిస్తున్నారు.వాస్తవానికి హెచ్ఐవి వ్యాప్తి అనేది కొంతకాలంగా మన దేశంలో తగ్గుముఖం పట్టింది. ఈ వ్యాధి పై ప్రభుత్వం విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తోంది. మరోవైపు శృంగారం లో పాల్గొనేటప్పుడు చాలామంది రక్షణ విధానాలను పాటిస్తున్నారు. అందువల్ల హెచ్ఐవి వ్యాప్తి చాలావరకు తగ్గిపోయింది. అయితే సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న పోస్ట్ ప్రకారం బీహార్ రాష్ట్రంలో ఈ వ్యాధి తీవ్రంగా ఉందని తెలుస్తోంది. అయితే దీనిపై ఇంతవరకు బీహార్ ప్రభుత్వం గానీ.. అక్కడి అధికారులు గాని ఎటువంటి అఫీషియల్ నోట్ విడుదల చేయలేదు.బీహార్ రాష్ట్రం పరువు తీయడానికే కొంతమంది ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాలో తమ రాష్ట్రం మీద లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారని.. ఇది సరైన విధానం కాదని చెబుతున్నారు. బీహార్ వెనుకబడిన రాష్ట్రం అయినప్పటికీ.. ఇక్కడి ప్రజలమైన తాము అడ్డగోలు పనులు చేయమని చెప్తున్నారు. ప్రభుత్వం మాకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని.. చివరి కి శృంగారం జరిపే విషయంలో కూడా తమకు ఒక అవగాహన ఉందని అక్కడి ప్రజలు అంటున్నారు.బీహార్ రాష్ట్రం కొన్ని రంగాలలో వెనుకబడిపోయినప్పటికీ మిగతా వాటిల్లో అంత అడ్డగోలుగా లేదని అక్కడి ప్రజలు అంటున్నారు. అడ్డగోలు రోగాలను తెచ్చుకోవడానికి తాము సిద్ధంగా లేమని.. తాము నాగరికులమని.. అనాగరిక జీవితం గడిపే దౌర్భాగ్యం మాకు లేదని అక్కడి ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా తమమీద ఆరోపణలు చేసేవారు.. మరొకసారి పునరాలోచన చేసుకోవాలని బీహార్ ప్రజలు సూచిస్తున్నారు.

## హెయిర్ డై తాగి నలుగురు విద్యార్థినుల ఆత్మహత్యా యత్నం..

అనంతపురం జిల్లాలో షాకింగ్ సంఘటన చోటు చేసుకుంది. కేఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థినులు ఒకేసారి ఆత్మహత్య ప్రయత్నం చేయడం కలకలం రేపింది. వీరు నలుగురు హెయిర్ డై రసాయనాన్ని తాగి చనిపోవడానికి నిర్ణయం తీసుకున్నట్టు వీరిని ఆసుపత్రికి తరలించిన కళాశాల సిబ్బంది చెబుతున్నారు. ప్రస్తుతం ఈ నలుగురు విద్యార్థినుల పరిస్థితి విషమంగా ఉంది. తల్లిదండ్రుల మందలింపుతో మనస్థాపానికి గురైన నలుగురు బాలికలు తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన నలుగురిలో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందినవారు. చదువుల ఒత్తిడి కారణంగానే బాలికలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తోటి విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ ఘటన పైన పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తును వేగవంతం చేశారు.పిల్లలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం సాధారణమైన విషయం కాదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## జీతాలు పెంచాలని మహిళా కార్మికుల ధర్నా

మేడ్చల్ నాచారం పారిశ్రామిక వాడలో ఉన్న షాహి ఎక్స్పోర్ట్స్ గార్మెంట్ సంస్థలో పని చేస్తున్న మహిళా కార్మికులు తమకు జీతాలు పెంచాలని చేస్తున్న ధర్నా కార్యక్రమం నేటికి 5వ రోజుకు చేరుకుంది. విధులను బహిష్కరించి పరిశ్రమ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా కార్మికులకు సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నారాయణ ధర్నాలో పాల్గొని కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4 రోజులగా మహిళా కార్మికులు ఎండలో కూర్చొని తమకు న్యాయం చేయాలని ధర్నా చేస్తున్న యాజమాన్యం స్పందించకపోవడం సరికాదన్నారు. కంపెనీలో పని చేస్తున్న మహిళలకు కనీసం గౌరవం ఇవ్వకుండా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని అలా ప్రవర్తించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వెంటనే మహిళా కార్మికులకు వారి పనికి తగ్గ జీతం పెంచాలన్నారు.

# ఫ్యూచర్ సిటీకి విపరీతమైన క్రేజ్

హైదరాబాద్, డిసెంబర్ 12,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ.. దేశంలో మరే ఇతర కొత్త నగర నిర్మాణానికి దక్కని అరుదైన ప్రాముఖ్యతను దక్కించుకుంది. 13,500 ఎకరాల్లో సువిశాలంగా రూపుదిద్దుకోనున్న ఈ నగరం, కేవలం రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 విజయంతోనే ప్రపంచ పారిశ్రామిక పటంలో కీలక గమ్యస్థానంగా నిలిచింది. ఈ సమ్మిట్‌లో 44 దేశాల ప్రతినిధులు హాజరు కావడం, రూ.5.7 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరగడం ఫ్యూచర్ సిటీ పట్ల ఇన్వెస్టర్ల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది.దేశంలో ఇప్పటికే అనేక స్మార్ట్ సిటీలు, కొత్త నగరాల నిర్మాణ ప్రతిపాదనలు దశాబ్దాలుగా కేవలం కాగితాలకే పరిమితమైన సందర్భాలు ఉన్నాయి. కానీ భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి వేదికగా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించడం అనేది సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికత, కార్యాచరణ వేగానికి నిదర్శనం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమ్మిట్ ముగిసిన వెంటనే ఫ్యూచర్ సిటీ కార్యరూపం దాల్చడానికి మార్గం సుగమమైంది. మౌలిక సదుపాయాలు, డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్,డ్రోన్లు, ఎంటర్టైన్మెంట్, డిఫెన్స్, ఏఐ వంటి రంగాలకు లక్షల కోట్ల పెట్టుబడులు తరలివస్తున్నాయి. ఈ ప్రాంతాన్ని నివాస కేంద్రంగా, వ్యాపార ? పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.భారత్ ఫ్యూచర్ సిటీ నగరాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్, క్రీడలు, డేటా సెంటర్స్, అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల జిల్లాలుగా మొత్తం ఆరు విభాగాలుగా నిర్మించనున్నారు. ముఖ్యమైన నిర్మాణ ప్రక్రియలో భాగంగా డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయించారు, వచ్చే ఫిబ్రవరి చివరిలో నిర్మాణాలు ప్రారంభం కానున్నాయి. ఇక మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు మొదలవుతాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షల మేరకు ఈ 13,500 ఎకరాల నగరాన్ని జీరో కార్బన్ సిటీగా రూపొందించే లక్ష్యంతో.. నగరం అంతటా అర్బన్ ఫారెస్ట్‌లు, రెయిన్ హార్వెస్టింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో పరిశోధన, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఇక్కడ ఉంటాయి. ఈ నగరం సమగ్ర జీవన కేంద్రంగా ఉండనుంది. ఇక్కడ 13 లక్షల మందికి ఉద్యోగాలు, 9 లక్షల జనాభా కోసం నివాస సముదాయాలు ఏర్పాటవుతాయి. అంతేకాకుండా రిలయన్స్ ఫౌండేషన్ వంతారతో వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, స్టార్ హోటళ్లు, రేసింగ్ ట్రాక్‌లు వంటి వినోద, క్రీడా సౌకర్యాలు కూడా అందుబాటులోకి రానున్నాయి.భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం అద్భుతమైన మౌలిక వసతులు, అత్యాధునిక రవాణా వ్యవస్థలతో ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలవనుంది. సమ్మిట్ విజయం తర్వాత దేశంలో ఏ కొత్త నగరానికి దక్కని ప్రాముఖ్యత ఈ ప్రాజెక్ట్‌కు దక్కింది. ఇది తెలంగాణ విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఫ్యూచర్ సిటీ కీలక పాత్ర పోషించనుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# తులసిపాకలు ఘాట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
# తొమ్మిది మంది మృతి

అల్లూరి జిల్లా, చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్డులో తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదం అల్లూరి జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపింది. శుక్రవారం ఉదయం సుమారు 4 గంటల సమయంలో ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలోకి దూసుకెళ్లడంతో 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో 23 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను తక్షణం చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు.ప్రాథమిక దర్యాప్తులో డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని చింతూరు సీఐ గోపాలకృష్ణ వెల్లడించారు. వేగం ఎక్కువగా ఉండటం వల్ల ఘాట్ రోడ్డులో బస్సుపై నియంత్రణ కోల్పోయినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు కలిసి సహాయక చర్యలు చేపట్టారు. లోయ ప్రదేశం కావడంతో రక్షణ చర్యలు కష్టసాధ్యమైందని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనతో ప్రాంతం అంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబాల్లో శోకసంద్రం నెలకొంది. దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఫస్ట్ టూ ట్వెల్త్...ఒక్కటేబోర్డు

హైదరాబాద్, డిసెంబర్ 12, తెలంగాణ పాఠశాల విద్యలో అతిపెద్ద మార్పులు రానున్నాయి. ఇప్పటిదాకా పదో తరగతి వరకు ఉన్న ఎస్ఎస్‌సీ బోర్డు, ఇంటర్ వరకు ఉన్న ఇంటర్మీడియట్ బోర్డు రెండు కలిసి పోనున్నాయి. ఈ మేరకు 1 నుంచి 12వ తరగతి వరకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు ఏర్పాటు చేయనుంది ప్రభుత్వం. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047లో ఈ విషయాన్ని వెల్లడించింది.ప్రస్తుతం ఉన్న సెకండరీ స్కూల్ సర్టిఫికేట్, ఇంటర్మీడియట్ బోర్డులను ఒకే అధికారంతో భర్తీ చేయడం ద్వారా తెలంగాణ తన పాఠశాల విద్యా వ్యవస్థను పునర్నిర్మించనుంది. కొత్త బోర్డు అన్ని వర్గాల పాఠశాలలకు విద్యా ప్రమాణాలు, నాణ్యతా నిబంధనలు, గుర్తింపును నిర్వహిస్తుందని ప్రభుత్వం తెలిపింది. డ్యూయల్-బోర్డు వ్యవస్థ నుండి వైదొలగాలని కేంద్రం రాష్ట్రాలకు చెబుతోంది.ప్రాథమిక, యూపీఎస్, ఉన్నత పాఠశాలలు వంటి ఒకే ప్రాంతంలో పనిచేసే పాఠశాలలు ఒకే ప్రధానోపాధ్యాయుడి కింద ఒకే సంస్థలో విలీనం అవుతాయి. ఈ ఏకీకృత పాఠశాలలు అన్నమాట ప్రీ-ప్రైమరీ నుండి 10వ తరగతి వరకు తరగతులను అందిస్తాయి. హైస్కూల్‌గా మారుతుంది. విలీనం ముందు విద్యార్థులకు తగిన ప్రత్యామ్నాయాలు అందిస్తారు. దీని ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతుంది. ఒకే ప్రాంతం, ఒతే ప్రదేశంలో ఉన్న వివిధ పాఠశాలలు ఒకే గొడుగు కిందకు వస్తాయి.ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో దశలవారీగా ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రవేశపెడుతుంది. సరిపడా ఉపాధ్యాయులను కూడా అందిస్తుంది. కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, వయస్సుకు తగిన ఏఐ అక్షరాస్యతతో పాటు పాఠశాల స్థాయి నుండి వృత్తి విద్యను ఏకీకృతం చేయాలని రాష్ట్రం యోచిస్తోంది. పరీక్షా వ్యవస్థ, అభ్యాస అంచనా పద్ధతులను కూడా పునఃరూపకల్పన చేస్తారు.విద్యా ప్రమాణాలను నియంత్రించడానికి తెలంగాణ స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ  ఏర్పాటు చేస్తారు. విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తిని చూస్తారు. దీని ఆధారంగా అవసరమైన చోట ఉపాధ్యాయులను పోస్ట్ చేస్తారు. జిల్లా, మండల స్థాయి సమీక్షలు ప్రతి సంవత్సరం ఉంటాయి. టెక్నాలజీ ద్వారా ట్రాన్స్‌ఫర్ రిపోర్ట్ తయారు అవుతుంది. నియామకాలు కోర్ సబ్జెక్టులు, ఆర్ట్స్, శారీరక విద్య, కౌన్సెలింగ్ వంటి అనుబంధ రంగాలను కవర్ చేస్తాయి. పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా పీహెచ్‌డీ అర్హత ఉంటే.. వారిని ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ కళాశాలలలో కూడా నియమించవచ్చు.ప్రభుత్వ ఆఎఇు కళాశాలలను కొత్త ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయులు, ఇన్-సర్వీస్ సిబ్బంది కోసం కోర్సులను అందించే విద్యా కేంద్రాలుగా మారుస్తారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నెట్‌వర్క్‌లను ప్రభుత్వం మరింత క్రియాశిలకంగా చేయనుంది. దీనిద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి పెడుతుంది. అంతేకాదు ఎన్‌ఆర్‌ఐలను కూడా ఇందులో భాగం చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

# గ్రేటర్ హైదరాబాద్  ఆఫీసులోనే నీళ్లు లేవ్

హైదారబాద్, డిసెంబర్ 12, హైదరాబాద్‌ను విశ్వనగరంగా మారుస్తాం, ఇంటింటికీ 24 గంటల మంచినీరు ఇస్తాం అని ప్రగల్భాలు పలికే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దలకు.. సొంత ఆఫీసులో నీటి కష్టాలు తీర్చడం చేతకావడం లేదు. నగర ప్రజల దాహార్తిని తీర్చాల్సిన బల్దియా ప్రధాన కార్యాలయంలోనే గత రెండు రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది.ట్యాంక్ బండ్ పక్కన ఠీవిగా కనిపించే ఈ పరిపాలనా భవనంలో బుధవారం మధ్యాహ్నం మొదలైన నీటి సమస్య గురువారం రాత్రి వరకు పరిష్కారం కాకపోవడంతో అధికారులు, సిబ్బంది, సందర్శకులు అల్లాడిపోయారు.జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీసులో గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఏడవ అంతస్తు వరకు నీటి సరఫరా వ్యవస్థ కుప్పకూలింది. మోటార్లు మొరాయించాయో, పైపులైన్లు పగిలాయో తెలియదు కానీ కార్యాలయంలోని ఏ ఒక్క నల్లాలోనూ చుక్క నీరు రాలేదు. మేయర్ విజయలక్ష్మి, కమిషనర్, అదనపు కమిషనర్లు, విభాగాధిపతులు కొలువుదీరే భవనంలోనే 24 గంటలకు పైగా నీటి సరఫరా నిలి చిపో వడం బల్దియా పనితీరుకు అద్దం పడుతోంది. నీటి సరఫరా లేకపోవడంతో భవనంలోని వాష్‌రూమ్‌లు, టాయిలెట్లు అధ్వానంగా తయారయ్యాయి. నీళ్లు లేక ఫ్లష్‌లు పని చేయక, దుర్వాసన వెదజల్లుతుండటంతో కారిడార్లలో నడవడమే కష్టంగా మారింది. ముఖ్యంగా వందలాదిగా ఉన్న మహిళా ఉద్యోగులు వాష్‌రూమ్‌లకు వెళ్లలేక, బయటకు చెప్పుకోలేక నరకం అనుభవించారు. అత్యవసర పరిస్థితుల్లో పక్కనే ఉన్న వేరే భవనాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.నగర నలుమూలల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం, జనన మరణ ధృవీకరణ పత్రాల కోసం, టౌన్ ప్లానింగ్ పనుల కోసం హెడ్ ఆఫీసుకు వచ్చే సామాన్య జనం పరిస్థితి మరీ దారుణంగా ఉంది. దాహం వేస్తే మంచి నీళ్లు దొరక్క, టాయిలెట్లకు వెళ్లే దారిలేక వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఊరందరికీ నీళ్లు పోస్తున్నామంటారు.. ఇక్కడేమో గొంతు తడుపుకోవడానికి కూడా దిక్కులేదు అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.సాధారణంగా నగరంలో ఎక్కడ నీటి సమస్య వచ్చినా వాటర్ ట్యాంకర్లు పంపించే జీహెచ్ఎంసీ.. తన సొంత ఆఫీసులో నీళ్లు లేకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ఘోరంగా విఫలమైంది. బిల్డింగ్ మెయింటెనెన్స్ విభాగం అధికారులు నిమ్మకు నీరెత్తిన ట్లు వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు మండిపడుతున్నారు. సమస్య మొదలై 30 గంటలు దాటుతున్నా కనీసం ట్యాంకర్ల ద్వారా అయినా నీటిని నింపే ప్రయత్నం చేయలేదని ఆరోపిస్తున్నారు. నీటి కొరత కారణంగా ఉద్యోగులు పడ్డ పాట్లు అన్నీ ఇన్నీ కావు. బుధవారం, గురువారం మధ్యాహ్న సమయాల్లో లం చ్ చేద్దామంటే కనీసం చేతులు కడుక్కోవడానికి, ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి కూడా నీళ్లు లేని దుస్థితి నెలకొంది. చాలామంది సిబ్బంది తెచ్చుకున్న లంచ్ బాక్సు లను అలాగే వెనక్కి తీసుకెళ్లారు. మరికొందరు ఆకలికి తట్టుకోలేక క్యాంటీన్లలో కొనుక్కున్న వాటర్ బాటిళ్ల నీటితో చేతు లు కడుక్కుని భోజనం కానిచ్చారు. చిన్న చిన్న అవసరాలకు కూడా బయట నుంచి నీళ్లు కొనుక్కోవాల్సి రావడంతో సిబ్బంది తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

# మళ్లీ విస్తరణ ఆశలు...

అదిలాబాద్, డిసెంబర్ 12,  ఉన్నది రెండు క్యాబినెట్ బెర్తులు. ఎంతోమంది ఆశావహులు. మరెన్నో క్యాస్ట్ ఈక్వేషన్స్. అయినా తన లెక్కలు తనకు ఉన్నాయంటున్నారు ఓ ఎమ్మెల్యే. ఎంబీసీ కోటాలో తనకు మినిస్ట్రీ పక్కా అని ధీమాగా ఉన్నారట. ఐయామ్ మోస్ట్ ఎలిజిబుల్ పర్సన్ అంటూ.. ఓ రేంజ్‌లో హోప్స్ పెట్టుకుని హైప్ క్రియేట్ చేస్తున్నారు. ఇంతకు ఎవరా ఎమ్మెల్యే? ఆయనకు అమాత్య యోగం అంత దగ్గరలో ఉందా?రెండో సారి క్యాబినెట్ విస్తరణపై ఆ ఎమ్మెల్యే ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎంబీసీ కోటా.. డిస్ట్రిక్ ఈక్వేషన్స్ ఎలా ఎన్నో లెక్కలు వేసుకున్నా.. అప్పట్లో జస్ట్ మిస్. అయినప్పటికి పట్టు వదలని విక్రమార్కుడిలా అలుపెరగని ప్రయత్నాలు చేస్తున్నారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఇంకా మంత్రి వర్గంలో రెండు బెర్తులు ఖాళీగా ఉండటంతో..ఎంబీసీ కోటాలో ఛాన్స్ కోసం పట్టుబడుతున్నారట. రెండో విడత మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కించుకోవాలనే ఆశతో సౌత్ టు నార్త్ ఎఫర్ట్స్ పెట్టినప్పటికీ ఫలితం దక్కలేదట.అయితే సామాజిక సమీకరణల నేపథ్యంలో ఇరుగు పొరుగు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మంత్రులయ్యారు కానీ..మక్కాన్ సింగ్ కోరిక నెరవేర లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలలో మోస్ట్ బ్యాక్ వర్డ్ క్యాస్ట్ ఎమ్మెల్యేగా మక్కాన్ సింగ్ ఒక్కరే ఉన్నారు. మొదటి నుంచి ఎంబీసీ కోటాలో తనకు బెర్త్ దక్కడం ఖాయమని భావించిన ఆయనకు.. జిల్లా ఈక్వేషన్స్ మాత్రం అడ్డంకిగా మారుతున్నాయట. ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ముగ్గురు మంత్రులు కేబినెట్ లో ఉండటంతో ఆయనకు ఛాన్స్ దక్క లేదు. అయితే నెక్ట్స్ విస్తరణలో మాత్రం జిల్లా నుండి ఓ మంత్రిని తప్పించైనా మక్కాన్ సింగ్ కు బెర్త్ ఖాయమనే చర్చ జోరుగా సాగుతోంది.2014, 2018లో రెండుసార్లు రామగుండం నుంచి పోటీ చేసి ఓడిన మక్కాన్ సింగ్.. 2023 ఎన్నికల్లో మాత్రం గెలుపొందారు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి హయంలో మక్కాన్ సింగ్ కు శాప్ ఛైర్మన్ పదవి దక్కింది. రాజశేఖర్ రెడ్డికే కాదు ఏపీ మాజీ సీఎం జగన్ తోసత్సంబంధాలున్నప్పటికి? మారిన రాజకీయ పరిణామాలతో ఆశించిన పదవులు ఆమడ దూరమయ్యాయి. ఇప్పుడు ఎమ్మెల్యేగా విజయం సాధించడం, పార్టీ అధికారంలో ఉండడంతో..ఎంబీసీ స్లోగన్ కలిసి వస్తుందనుకున్నారు. మొదట విడతలో బీసీ కోటలో పొన్నం ప్రభాకర్, కొండా సురేఖకు మంత్రి పదవులు దక్కగా..రెండో విడత క్యాబినెట్ విస్తరణలో వాకిటి శ్రీహరి మంత్రి అయ్యారు. ఎంబీసీ కోటాను పరిగణలోకి తీసుకుంటే?తనకు మినిస్టర్ పదవి దక్కుతుందనేది మక్కాన్ సింగ్ నమ్మకం.క్యాబినెట్ లో మొత్తం 18మందికి అవకాశం ఉండగా..సీఎంతో కలిసి 16 మందితో క్యాబినెట్ కొనసాగుతుంది. మొదటి విడతలో 11 మందిని, రెండో విడతలో ముగ్గురికి క్యాబినెట్ లో బెర్త్ లు దక్కాయి. జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంతో మరో రెండు ఖాళీలు మాత్రమే మిగిలి ఉన్నాయి. మిగిలిన రెండింట్లో ఓ ఛాన్స్ ఇవ్వాలంటున్నారట మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. పార్టీకి వీర విధేయుడిగా పని చేయడమే కాదు?సామాజిక పరంగా చూసుకున్నా మోస్ట్ ఎలిజిబుల్ పర్సన్ అంటున్నారట.సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడే కాదు..రాహుల్ గాంధీతో మంచి సంబంధాలున్నాయి. ఇక అమాత్య పదవి దక్కితే మాత్రం మొదటి మంత్రిగా రామగుండం పొలిటికల్ హిస్టరీలో మిగిలిపోనున్నారు. కాబట్టి? మక్కాన్ మంత్రి పదవి కోసం మాములుగా ట్రై చేయడం లేదట. అయితే అమాత్య రేసులో ఉన్న మక్కాన్ సింగ్ కు?రెండోసారి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడి పదవి దక్కింది. డీసీసీ ప్రెసిడెంట్ పోస్ట్ వచ్చినా తన సీనియారిటీకి తగ్గ పదవి ఇవ్వలేదనే అసంతృప్తితో ఉన్నారట ఎమ్మెల్యే. మంత్రి పదవి ఎలాగో పెండింగ్ లో పడుతుంది.. కనీసం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ అయినా ఇవ్వాలి కదా అంటూ తన సన్నిహితుల దగ్గర డిస్కస్ చేస్తున్నారట. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కల నెరవేరుతుందా.. ఆయన మంత్రి పదవి ఆశ తీరుతుందో చూడాలి.

# డివిజన్ల పునర్విభజన షురూ

హైదారబాద్, డిసెంబర్ 12, ఎల్బీనగర్ నియోజకవర్గంలో డివిజన్ల పునర్విభజనతో నూతన డివిజన్ల ఏర్పాటుతో పాటు రాజకీయ వర్గాల్లో నూతనోత్సాహం కనిపిస్తుంది. జీహెచ్ఎంసీలో శివారు ప్రాంతాలను విలీనం చేసిన అనంతరం నూతన డివిజన్లను వాటి పేర్లలో ప్రాథమిక నోటిఫికేషన్ ప్రకటించారు. కాగా, ఎల్బీనగర్ జోనల్ లోని హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిళ్ల పరిధిలోని  డివిజన్లను పునర్విభజన చేశారు.నూతనంగా 9 నూతన డివిజన్లు ఏర్పాటు కాబోతున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మూడు సర్కిళ్లలో ఇప్పటివ రకు మొత్తం 13 డివిజన్లు ఉండగా, వాటి స్థానంలో మొత్తం 22 డివిజన్లు రానున్నాయి. నూతన డివిజన్ల ఏర్పాట్లపై అభ్యం తరాలు, సలహాలు, సూచనలు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు కోరుతున్నారు.  ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 11 డివిజన్లు ఉన్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 11 డివిజన్లు ఉన్నాయి. వీటికి అదనంగా నూతనంగా 7 డివిజన్లు ఏర్పాటు చేయడంతో మొ త్తంగా 18 డివిజన్లు ఏర్పాటు కానున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన సరూర్ నగర్, ఆర్కేపురం డివిజన్లను సైతం పునర్విభజన చేశారు. రెండు డివిజన్ల స్థానం లో మరో రెండు డివిజన్లు ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం జీహెచ్ఎంసీ జోనల్ పరిధిలో ఇప్పటి వరకు మూడు సర్కిళ్ల ఉన్నాయి. వీటిలో హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిళ్లు ఉన్నాయి. హయత్ నగర్ సర్కిల్ పరిధిలో నాలుగు డివిజన్లు నాగోల్, మన్సూరాబాద్, హయత్ నగర్, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్లు ఉన్నాయి. ఎల్బీనగర్ సర్కిల్ లో ఇప్పటివరకు వనస్థలిపురం, హస్తినాపురం, చంపాపేట, లింగోజిగూడ డివిజన్లు ఉన్నాయి.సరూర్ నగర్ సర్కిల్ లో ఇప్పటివరకు కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం, సరూర్ నగర్, ఆర్కే పురం డివిజన్లు ఉన్నాయి. మూడు సర్కిళ్ల పరిధిలోని డివిజన్లను పునర్విభజన చేసి, కొత్తగా ఎనిమిది డివిజన్లు ఏర్పాటు చేశారు. సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం డివిజ న్లను యథావిధిగా ఉంచారు. అయితే, మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్ నగర్ డివిజన్ ను విభజించి డాక్టర్స్ కాలనీ పేరుతో కొత్త డివిజన్, రామకృష్ణాపురం డివిజన్ ను విభజించి ఎన్టీఆర్ నగర్ పేరుతో నూతన డివిజన్ ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఎల్బీనగర్ సర్కిల్ లో ఉన్న చంపాపేట డివిజన్ విభజించి నూతనంగా కర్మన్ ఘాట్,  హస్తినాపురం డివిజన్ నుంచి  బైరామల్ గూడ, వనస్థలిపురం డివిజన్ నుంచి చింతలకుంట,  నాగోల్ డివిజన్ నుంచి సాయినగర్, మన్సూరాబాద్ డివిజన్ నుంచి లెక్చరర్స్ కాలనీ, హయత్ నగర్ డివిజన్ నుంచి హైకోర్టు కాలనీ, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ నుంచి  సాహెబ్ నగర్ డివిజన్లను ఏర్పాటు చేశారు. తాజాగా ఎల్బీనగర్  నియోజకవర్గంలో  7 డివిజన్లు, మహేశ్వరం నియోజకవర్గంలో 2 నూతన డివిజన్లు ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం డివిజన్లను యథావిధిగా ఉంచారు. నియోజకవర్గంలోని డివిజన్ల పునర్విభజనతో రాజకీయ పార్టీలో నూతనోత్తేజం కనిపిస్తుంది. సుమారు 40 వేల జనాభాకు ఒక డివిజన్ ఏర్పాటు చేస్తుండడంతో కొత్తవారికి రాజకీయ రంగ ప్రవేశం లభిస్తుంది. పాలన వికేంద్రీకరణ కావడంతో ప్రజలకు మౌలిక, కనీస సౌకర్యాలు, వసతులు అందుబాటులోకి వస్తాయి. దీంతో పాటు కొత్తగా రాజకీయ అవకాశాలు అందరికీ అందుబాటులోకి వస్తాయి.

# ప్రతి వ్యక్తికి ఆరోగ్యం మొదటి ప్రాధాన్యం కావాలి

## – ది అపోలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు



చిత్తూరు, డిసెంబర్ 12:  యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డేను పురస్కరించుకుని ది అపోలో యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆరోగ్య వ్యవస్థల బలోపేతం, ఆరోగ్య అవగాహన, వైద్య సేవల అందుబాటు వంటి అంశాలపై దృష్టి సారించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు విలువైన సూచనలు అందించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు మాట్లాడుతూ, "ప్రతి వ్యక్తి ముందుగా తన ఆరోగ్యానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముందస్తు జాగ్రత్తలు ఎంతో కీలకం" అని అన్నారు. అలాగే హెల్త్ సర్వీసులు, ఇన్సూరెన్స్ పాలసీ వంటి అంశాలపై ప్రతి ఒక్కరికి స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. ఆరోగ్య రంగంలోని సమగ్ర జ్ఞానాన్ని అందించడంలో అపోలో గ్రూప్ సరైన వేదికగా నిలుస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసి ఫీల్డ్‌లోకి అడుగుపెడుతున్న విద్యార్థులు సేవాభావంతో సమాజంలో ఆరోగ్య అవగాహన పెంపొందించాలని రిజిస్ట్రార్ సూచించారు.ముఖ్య వక్తగా పాల్గొన్న స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ప్రాధాన్యతను వివరించారు. ప్రతి వ్యక్తికి నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, ఈ బాధ్యత ప్రభుత్వాలు మరియు ఆరోగ్య సంస్థలపైన ఉందని పేర్కొన్నారు. ఆరోగ్య సేవల్లో సమాన హక్కు, ఆర్థిక భద్రత, బలమైన వైద్య వ్యవస్థలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కవితకు గులాబీ టార్గెట్...



మెదక్, డిసెంబర్ 12 కారు వర్సెస్ కవిత ఫైట్ ఎటు వెళ్తోంది? జాగృతి టార్గెట్ బీఆర్ఎస్సేనా? ఇక బీఆర్ఎస్‌కూ జాగృతే టార్గెట్‌గా మారిందా..?నాన్న దేవుడు. అన్నతో నో ఇష్యూస్.. హరీష్ తోనే అసలు సమస్య అంటూ మొదట్లో ప్రకటన చేసింది. ఆ తర్వాత కొద్దిరోజులు సైలెంట్ గా ఉన్న కవిత పృుడు జనం బాటలో తన గేర్ మార్చేస్తుంది. రోజురోజుకూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, మాజీ మంత్రులను టార్గెట్ చేస్తూ హీట్ పుటిస్తోంది. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా జిల్లాల పర్యటన చేస్తున్న కవిత..ఎక్కడికి వెళ్లినా పదేళ్ల బీఆర్ఎస్ పాలన మొత్తం అవినీతిమయం, అసలు అభివృద్ధి ఏం జరిగింది అనేలా మాట్లాడుతూ వస్తున్నారు.మొన్నటి వరకు సుతిమెత్తంగా, సున్నితంగా విమర్శిస్తూ వచ్చిన కవిత..ఇప్పుడు ఏకంగా ఒక్కో ఎమ్మెల్యేను, మాజీమంత్రిని పర్సనల్ గా టార్గెట్ చేస్తూ అవినీతి ఆరోపణలు.. కబ్జాలు అంటూ దుమ్మెత్తిపోస్తున్నారు. చివరకు కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గానికి వెళ్లి కూడా బీఆర్ఎస్ లీడర్లను టార్గెట్ చేస్తుండటం చర్చకు దారితీస్తోంది. ఇదంతా గమనించిన గులాబీ లీడర్లు..కవిత బీఆర్ఎస్ నే టార్గెట్ చేస్తుందని తమపై చేస్తున్న వ్యాఖ్యలకు సైలెంట్ గా ఉంటే ఇంకా వీక్ అయిపోతామనే నిర్ణయానికి వచ్చారట. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు అవినీతి చేశారంటూ..ఇండైరెక్టగా గత బీఆర్ఎస్ పాలన అంతా అవినీతిమయమే అనేలా కవిత ఆరోపిస్తుండటం గులాబీ లీడర్లకు అస్సలు మింగుడు పడటం లేదట. దీంతో కవిత వ్యాఖ్యలకు అంతే స్థాయిలో రియాక్ట్ అవ్వాలని డిసైడ్ అవ్వడమే కాదు.. డైరెక్ట్ ఎటాక్ కు దిగారు.కవిత తను పర్యటిస్తున్న నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నా?వారిని పల్లెత్తు మాట అనకుండా తమపైనే విరుచుకుపడటం బీఆర్ఎ? నేతలకు మింగుడు పడటం లేదు. మొన్నటివరకు కవితపై బీఆర్ఎస్ నేతలు ఆచితూచి అడుగులు వేశారు. ఎంతైనా తమ అధినేత కూతురు కాబట్టి సంయమనంతో వ్యవహరిస్తూ వచ్చారు. ఇప్పుడు కవిత డోస్ పెంచి వాయిస్ రేజ్ చేస్తుండటంతో బీఆర్ఎస్ లీడర్లు కూడా తగ్గేదేలే అంటున్నారు. మొన్న మాజీమంత్రి జగదీష్ రెడ్డి, ఆ తర్వాత మరో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కవిత ఆరోపణలపై తీవ్రస్థాయిలో ఫైర్ అవ్వగా.. ఇప్పుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కవితకు లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చిపడేశారు. కవిత ఏ కేసులో జైలుకు వెళ్లారో మరిచిపోయి ఇలా తమను విమర్శించడం ఏంటని డైరెక్ట్ అటాక్ కు దిగుతున్నారు.కవిత ఆరోపణలు చేయడంతో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఘాటుగా రియాక్ట్ అయ్యారు. కవిత చరిత్ర ఏంటో తనకు బాగా తెలుసన్న ఆయన.. ఇంకా ఎక్కువ మాట్లాడితే గుట్టు విప్పుతానంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చి పడేశారు. కవిత పెంపుడు కుక్కకు విస్కీ అని పేరు పెట్టుకున్న కవిత.. పదేళ్లలో ఏమేం చేసిందో అంతా తెలుసంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. అయితే కవిత బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేసినా..గులాబీ లీడర్లు కవితకు కౌంటర్ గా మాట్లాడినా..నువ్వు అవినీతి చేశావంటే నువ్వు దోచుకున్నావంటూ ఆరోపణలు గుప్పించుకోవడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ రెండు వర్గాలు కేసీఆర్ హయాంలో నిర్ణయాలపైనే అలిగేషన్స్ చేసుకుంటుడంతో..ఇండైరెక్ట్ గా గులాబీ బాస్ కు తలనొప్పిగా మారిందన్న టాక్ నడుస్తోంది.

## జాతీయ సంక్షోభాలపై పార్లమెంట్ లో చర్చ అవసరం

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



పెద్దపల్లి దేశం ప్రస్తుతం తీవ్ర అస్థిర పరిస్థితులను ఎదుర్కొంటున్న దని ప్రజలకు నేరుగా ప్రభావం చూపే అంశాలు పార్లమెంట్లో చర్చకు రాకపోవడం విచారకర మని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ డీజీసీఏ కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన రెండేళ్లు అవుతున్నా, ఇండిగో మాత్రం వాటిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ఈ అంశంపై చర్చ తప్పనిసరి కావాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఢిల్లీలో కాలుష్యం 500కి పైగా ఏక్యూఐ చేరి ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుండగా, దీనిపై కూడా ప్రభుత్వం మౌనం వహిస్తున్నద ని విమర్శించారు.దేశ ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూరూపాయి విలువ పడిపోవడం ఆందోళనకరమని, రూపాయి ఐసీయూలో ఉన్నట్లుగా అనిపిస్తుందన్నారు. నిరుద్యో గం పెరిగిందని, మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. పార్లమెంట్లో చర్చించాల్సిన అసలు సమస్యలను పక్కన పెట్టి, 150 సంవత్సరాల క్రితం అంశాలపై చర్చ జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఎంపీ సలహా ఇచ్చారు. ఏంపీ రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు హోంమంత్రి సమాధానం ఇవ్వకుండా దారి మళ్లించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఎన్నికల కమిషనర్ ఎంపికలో ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారని, న్యాయవ్య వస్థపై గౌరవం ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. ఈ విషయాలను ప్రభుత్వం వ్యక్తిగతంగా కాకుండా దేశ ప్రయోజనంగా తీసుకొని చర్చకు రావాలని ఎంపీ వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజు ఉదయం వేములవాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ ఆదేశాల మేరకు సెక్రెటరీ సివిల్ జడ్జ్ పి. లక్ష్మణ చారి సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి హెల్ప్ డెస్క్ ప్రారంభించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోగులకు అందించేటటువంటి వివిధ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు, చికిత్సల కు సంబంధించి అవసరమైన వివరాలు మరియు సహాయం అందించడానికి పానెల్ అడ్వకేట్లు మరియు పారా లీగల్ వాలంటీర్లతో ఇట్టి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ అనిల్ కుమార్ ప్రభుత్వం కల్పించినటువంటి వివిధ ఆరోగ్య పథకాలు, సదుపాయాలు వాటి వివరాలు తెలుసుకొని ప్రజలు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుడిసె సదానందం, డాక్టర్ సంతోష్ చారి, డాక్టర్ తిరుపతి, డాక్టర్ నయీమ్ జహాసేక్, లోక్ అదాలత్ మెంబర్ ఆడెపు వేణు, ల్యాండ్స్ డిప్యూటీ కౌన్సిల్ మల్లేష్ యాదవ్, పానల్ అడ్వకేట్ అరుణ పార లీగల్ వాలంటీర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పుల తడకగా జీహెచ్ఎంసి డిలిమిటేషన్ ప్రక్రియ

హైదరాబాద్ పారదర్శకత లోపం కారణంగానే జీహెచ్ఎంసి లో డివిజన్ ల డీ లిమిటేషన్ తప్పులతడకగా ఉందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆయన సనత్ నగర్ లోని అశోక్ కాలనీలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అశోక్ కాలనీలో రోడ్లపై అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేస్తూ వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రోడ్డును ఆక్రమించి షెడ్లను నిర్మించారని స్థానికులు ఎమ్మెల్యే కు పిర్యాదు చేశారు. కొందరు వాహనాల పార్కింగ్ కు కిరాయిలు వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఆదేశించారు. వాహనాలను నిలిపే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నే సనత్ నగర్ లో అసలైన అభివృద్ధి జరిగిందని అన్నారు. ట్రాఫిక్ రద్దీకి సరిపడా ఫతే నగర్ ఫ్లై ఓవర్ లేక వాహనదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం హయాంలో ఫ్లై ఓవర్ విస్తరణ, సనత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం కోసం 100 కోట్ల రూపాయలు మంజూరు చేసి శంఖుస్థాపన చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పనులను రద్దు చేసిందని వివరించారు. ఈ ప్రభుత్వానికి ప్రజా సమస్యలు పట్టవని, అభివృద్ధి పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. డివిజన్ ల విభజన సక్రమంగా లేకపోవడంతో ప్రజలు గందరగోళం కు గురయ్యే పరిస్థితి నెలకొందని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని తప్పిదాలపై వివరాలు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. డీ లిమిటేషన్ లో జరిగిన తప్పిదాలపై ప్రభుత్వం సక్రమంగా స్పందించకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామని చెప్పారు.

### బస్తీ దవాఖాన తనిఖీ

అశోక్ కాలనీలోని బస్తీ దవాఖాన ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకస్మిక తనిఖీ చేశారు. దవాఖాన లో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా?, ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఆఅ శ్రీనివాస్, ఇఇ వెంకటనారాయణ, వాటర్ వర్క్స్ ఉఓ ప్రభాకర్, స్ట్రీట్ లైట్ ఆఇ శిరీష, ఎలెక్ట్రికల్ ంఇ శ్రీనివాస్, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, నోమాన్, జమీర్, రాజేష్ ముదిరాజ్, శేఖర్, వసీం, బాలరాజ్ షౌకత్ తదితరులు ఉన్నారు.

## మిత్రుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న మిత్ర బృందం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన వనపర్తి మహేందర్ అకాల మరణానికి చింతిస్తూ అతని పదవ తరగతి మిత్రబృందం మహేందర్ కూతురు పేరుపై 2 లక్షల రూపాయలు ఫిక్స్ చేసి అట్టి బాండ్ను పదవ తరగతి మిత్రులు సుభాష్ రెడ్డి, యూత్ క్లబ్ సభ్యులు, సింగపూర్ మిత్రమండలి బృందం శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. 2 లక్షల రూపాయల ఫిక్స్ బాండ్ ను అందించిన గ్రామ మిత్రులకు మహేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, శాంతరాజు పల్లె మాజీ ఉపసర్పంచ్ నల్ల సతీష్ రెడ్డి, సుభాష్ యూత్ అధ్యక్షులు వికృతి సాయి, అయిత వెంకన్న, కొట్టాల కార్తీక్, మిట్టపల్లి సునీల్, సూదవేణి నరేష్, బూర శివ, బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిపేటలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం






**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** వట్టిపల్లి, మండలంలోని సాయిపేట, గ్రామంలో శుక్రవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు, గ్రామంలోని పలుచోట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, గ్రామంలో ఉన్న ప్రాథమిక అవసరాల గురించి తెలుసుకున్నారు,గ్రామంలో డ్రైనేజీ,రహదారులు,త్రాగునీటి,వంటి పలు అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా, బీజేపీ సర్పంచ్ అభ్యర్థివాటినిగమనించారు,గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలనే అభిప్రాయాన్ని ,ప్రజల సూచనలు, అవసరాలను సంబంధిత అధికారులకు తెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుద్దాల గ్రామంలోని కావేరి పత్తి మిల్లులో ఘోర అగ్నిప్రమాదం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున సాయంత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామంలో ఉన్న కావేరి పత్తి మిల్లులో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. పత్తి మిల్లులో భారీ మొత్తంలో నిల్వ ఉన్న ప్రతి ఒక్క సారిగా మంటల తాకిడికి గురి అయింది. క్షణాల్లో మంటల్లో ఉవ్వెత్తున ఎగసిపడటంతో మిల్లు ఆవరణ అంతా మరియు వేములవాడ రోడ్డు దట్టమైన పొగ అలుముకున్నది. ఈ అగ్ని ప్రమాదంలో కోట్లాది రూపాయల విలువైన పత్తి దగ్ధమైనట్లు సమాచారం అందుతున్నది. ఘటన జరిగిన వెంటనే మిల్లు సిబ్బంది, మరియు స్థానికులు మంటలను నార్పడానికి శతవిధాల ప్రయత్నాలు చేసినారు. మిల్లు సిబ్బంది అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించవలసి వచ్చింది. ఎన్ని కోట్ల రూపాయల మేర పత్తి నష్టం జరిగిందో అంచనా వేయవలసి ఉంది.

## ఎముకలు కొరికేలా చలి తీవ్రత..



హైదరాబాద్ డిసెంబర్ 12 భాగ్యనగరంలో చలి వణికిస్తోంది, ఎముకలు కొరికేలా చలి తీవ్రత మారింది. హైదరాబాద్ లో సాధారణ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. తెల్లవారుజామున బయటక రావాలంటే భయం వేస్తోంది. నీళ్లను ముట్టుకుంటే చాలు కరిచేస్తున్నాయి. జనం చలితో వణికిపోతున్నారు. శుక్రవారం ఉదయం జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాంతాలలో 12 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ శివారులో శెరిలింగం పల్లి 6.3లీ సెంటీ గ్రేడ్, మొయినాబాద్ వంటి శివార్లలో 5.4లీ సెంటీ గ్రేడ్ ఇబ్రహీంపట్నంలో 6.3లీ సెంటీ గ్రేడ్ నమోదయ్యాయి. సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు చలి గాలులు, పొగమంచుతో రహదారులు కమ్ముకుంటున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. పొగ మంచు, శీతల గాలుల కారణంగా రాత్రి పూట చలి ఎక్కువగా ఉంటుందని, రానున్న మూడు రోజుల్లో మరింతగా ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. రాత్రి కంటే ఉదయం 4 గంటల ప్రాంతంలో చలి ఎక్కువగా నమోదవుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తుందని, వాతావరణ శాఖ వెల్లడించింది.


## జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



**ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా డిసెంబర్12:**తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ,కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద,నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఆచార్య,కార్య నిర్వహణ కమిటీ చైర్మన్ డాక్టర్ వలబోజు మోహన్ రావు,
కన్వీనర్ పొన్నెకంటి శ్రీనివాసాచారి,
కోఆర్డినేటర్ డాక్టర్ వేముల తిరుపతిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం,నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇండియన్ ఐకాన్ పురస్కారం,స్పోర్ట్స్ ఇండియన్ ఐకాన్ పురస్కారం,యూత్ ఇండియన్ ఐకాన్ పురస్కారం,ఉమెన్ ఇండియన్ ఐకాన్ పురస్కారం,భారత స్ఫూర్తికిరిటీ పురస్కారం,నటరాజ పురస్కారం,మహానంది పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,కర్ణాటక,తమిళనాడు,ఒరిస్సా,మహారాష్ట్ర,పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈవెంట్ ఆర్గనైజర్స్,ఈవెంట్ మేనేజర్స్,డాన్స్ మాస్టర్లు, యాంకర్లు,సాహిత్యం,రచన,కవులు,కళాకారులు,సంగీతం,నృత్యం, భరతనాట్యం,కూచిపూడి,కోలాటం, చిత్రలేఖనం,శిల్పి,నాటకం,జానపదం,మిమిక్రీ,అవధానం,విద్య,వైద్యం,ఇంద్రజాలం,ముఖాభినయం,హరికథ,ఒగ్గు కథ,బుర్రకథ,రంగస్థలం కళాకారులు,వాస్తు,జ్యోతిష్యం,భక్తి,పురోహితం,యోగా,క్రీడా,సామాజిక సేవా,షార్ట్ ఫిలిం,పర్యావరణ పరిరక్షణ,సైన్స్ అండ్ టెక్నాలజీ,డోలక్, హార్మోనియం,భజన కళారంగం,వ్యవసాయం,కరాటే,మ్యాజిక్,టీవీ నాటక కళాకారులు,వాయిద్య కళాకారులు,యువజన మహిళా సంఘాలు,ఉపాధ్యాయ,ఉద్యోగ,విద్యార్థులు,గ్రామీణ అభివృద్ధి తదితర రంగాలలో పనిచేస్తున్న ప్రతిభావంతులైన వారు పురస్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు.దరఖాస్తులు ఈ నెల 31 వరకు పంపాలన్నారు. పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జనవరి 25న వరంగల్ నగరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలకు 9100174351,9494400158 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## ఘనంగా కాళభైరవ స్వామి దేవాలయం 3వ వార్షికోత్సవం

## దేవస్థాన ఛైర్మన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో విశేష ఉత్సవాలు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 12:**ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో వెలసిన ఓం శ్రీ కాళభైరవ స్వామి దేవస్థానం ఈరోజు 3వ వార్షికోత్సవంను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి దేవాలయ ఛైర్మన్ శ్రీ ప్రభాకర్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా

ఆలయ ప్రాంగణం పూల వర్షంలా అలంకారం ప్రవేశ ద్వారం నుండి గర్భ గుడి వరకు పూలమాలలతో అద్భుతంగా అలంకరించారు.

ప్రత్యేకంగా అలంకరించిన స్వామి వారు భక్తులకు దర్శనమిచారు.భక్తి పార్వశంతో పూజలు,ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృప కోసం ప్రత్యేక పూజలు చేశారు.

ధూపదీపాల సువాసనలతో ఆలయం అంతా పవిత్ర వాతావరణం, మహిళల హారతులు %–%సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు హారతులు పట్టి స్వామివారికి ప్రత్యేక సేవలు అందించారు. పెద్దలు, మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదం భక్తులకు అందించారు.

స్వామి వారి ఆశీర్వాదంతో, భక్తుల సహాయ సహకారాలతో దేవాలయ అభివృద్ధిని మరింత విస్తృతం చేస్తాం. కాళభైరవ స్వామి కృప ఎల్లప్పుడూ ప్రజలపై వుండాలి అని ఆలయ చైర్మన్ ప్రభాకర్ తెలిపారు.

## సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబరిచిన హంసిని - ధార్మిక పాఠశాల విద్యార్థులు







**వేములవాడ (ప్రజాబలం దినపత్రిక ) డిసెంబర్ -12** వేములవాడ పట్టణంలోని హంసిని, ధార్మిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. వినూత్న ఆలోచనలతో దాదాపు 200 ప్రాజెక్టులు తయారు చేసి విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి స్టాల్ వద్ద విద్యార్థుల ఉత్సాహం, శోధనా తపన స్పష్టంగా అలరించింది. సైన్స్ ఫెయిర్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ విద్యార్థులు రూపొందించిన మోడళ్లను ఆసక్తిగా పరిశీలించారు. వారిలో ఉన్న సృజనాత్మకతను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులే న్యాయనిర్ణేతలుగా వ్యవహరించడం ఈ సైన్స్ ఫెయిర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లల ప్రతిభను ప్రత్యక్షంగా చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ మండలంలో కలకలం రేపిన కత్తిపోట్లు.

## వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పై కత్తులతో దాడి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు పై గుర్తుతెలియను దుండగులు కత్తులతో దాడి చేసినారు. తన స్వగ్రామమైన వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషిచేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు శుక్రవారం రాత్రి రెండు గంటల సమయంలో తన ఇంటి వద్ద కారు పార్కింగ్ చేస్తుండగా మాట్లాడేది ఉందని పక్కకు పిలిచి కత్తులతో దాడి చేసినారు. తలపై, చేతి పై తీవ్ర గాయాలయ్యాయి.రోడ్డి రాజు ప్రమాదాన్ని పసిగట్టి చేయి అడ్డుపెట్టి కేకలు పెట్టడంతో దుండగులు పారిపోయినారు. వెంటనే కుటుంబ సభ్యులు, సన్నిహితులు రోడ్డి రాజును వేములవాడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించినారు. రోడ్డి రాజును పరీక్షించిన డాక్టర్లు ప్రాణాపాయం లేదని తెలిపినారు. విషయం తెలుసుకున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అర్ధరాత్రి వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రుని పరామర్శించి, జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు. వేములవాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి

తాండూర్ గ్రామాల అభివృద్ధికి పాటుపడే, గ్రామ అభ్యున్నతికి కట్టుబడి ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనె స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని మాదారం ,మాదారం త్రీ ఇంక్లైన్ ,రాజీవ్ నగర్, అచలాపూర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించి, రోడ్ షో చేపట్టారు .ఈ సందర్భంగా మాదారం ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని టిఆర్ఎస్ పార్టీకి అప్పగిస్తే ,కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకొని తెలంగాణ రాష్ట్రంపై 8 లక్షల కోట్ల అప్పును చేసిందన్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన హామీలను ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ,ఏకకాలంలో రైతులకు రుణమాఫీ ,500 రూపాయలకే గ్యాస్, రైతు భరోసా నిధుల విడుదల తోపాటు ప్రతి గ్రామంలో వాడవాడన సిసి రోడ్లతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత పదేళ్ల పాలనకు, ఈ రెండేళ్ల అభివృద్ధికి తేడాను గమనించి అభివృద్ధి చేసిన కాంగ్రెస్ అభ్యర్థులకే ఎన్నికల్లో పట్టం కట్టాలన్నారు . ఓటమి భయంతోనే ప్రతిపక్ష బిజెపి బిఆర్ఎస్ లు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణ చేస్తున్నాయన్నారు మాదారం ఓపెన్ కాస్ట్ అయితే గనక ప్రతి ఒక్కరికి పునరావాసం కల్పించడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా అభ్యర్థులంతా కలిసి మాదారం గ్రామస్తులకు వాగ్దానం చేశారు గ్రామంలోని ప్రధాన సమస్య అయిన కోతుల సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు కాంగ్రెస్ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులందరినీ గెలిపిస్తే గెలిచిన వెంటనే సొంత ఖర్చులతో కోతులను పట్టిస్తామని హామీ ఇచ్చారు ఒకవేళ హామీని నెరవేర్చుకొని పక్షంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఓటు అడగబోమని స్పష్టం చేశారు.

## పట్లూర్ కాంగ్రెస్ ప్రభుత్వం తోని అభివృద్ధి సాధ్యం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి పరశురామును భారీ మెజార్టీతో గెలిపించాలని మర్పల్లి మండల్ ప్రెసిడెంట్ తుమ్మల సురేష్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్ కె ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టరేట్ అవార్డు గ్రహీత సనా గారి కొండల్ రెడ్డి బ్లాక్ టు అధ్యక్షులు కృష్ణారెడ్డిఎంపిటిసి సురేష్ రాకేష్ ఎంపిటిసి రాజు మహేందర్,తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం ముఖ్యంగా తెలంగాణ సభాపతి స్పీకర్ మన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా వాస్తవ్యులు కావడం చాలా గొప్ప విషయం మన జిల్లాను వారు అనేక విషయాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కంపెనీలు మన ప్రాంతానికి తేవడానికి నిరంతరం స్పీకర్ గారు కృషి చేస్తున్నారు మనమందరం కూడా కాంగ్రెస్ అభ్యర్థి పరశురాంకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు పెద్దలు తెలిపారు

## పట్లూర్ సర్పంచ్ అభ్యర్థి బానోత్,సునీల్ గెలుపు



**వికారాబాద్ నియోజకవర్గం డిసెంబర్ 12(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/పట్లూర్ బి ఆర్ఎస్ అభ్యర్థి బానోత్ సునీల్ గెలుపు పక్క అని మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ మర్పల్లి మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ తెలిపారు పదేళ్ల సుదీర్ఘ పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ ఫార్మేషన్ రోడ్లు పల్లె ప్రకృతి వనాలు పట్లూర్ గ్రామానికి అందాదా మూడు కోట్ల వరకు నిధులు మంజూరు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వమని తెలిపారుకుటుంబానికి పెద్దకొడుకులా కేసీఆర్ చేసిన సేవలు సంక్షేమ పథకాలు అభినందనీయమని మరపురాని సేవలని ప్రజా క్షేమం కొరకు యువత మేలుకొరకు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు ఆలోచించి కష్టపడి ప్రజల ముందుకు తెచ్చిన సంక్షేమ పథకాలు చిరస్మరణీయమని తెలిపారు ప్రచార కార్యక్రమంలో పెద్ద మనుషులు అమ్మమ్మ లాంటి వయస్సున్న వాళ్లు నెలసరి కనీస అవసరాలకు మొదటి వారంలోనే నాకు పింఛన్ ఇచ్చేవారని ఆయన నూరేళ్లు చల్లగా ఉండాలని ప్రజలు దీవెన హారతులు పలికినట్టు తెలిపారు పట్లూర్ సర్పంచ్ అభ్యర్థి సునీల్ గెలుపు దిశగా అన్ని వర్గాల ప్రజలు గులాబీ జెండా విజయం వరిస్తుందని మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ మర్పల్లి మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ , రవి, బషీర్, నర్సింలు,గ్రామ ప్రజలు పెద్దలు యువకులు తెలిపారు

## రావులపల్లి సర్పంచ్ అభ్యర్థి మాదిరిగాశ్రీకాంత్ రెడ్డి కారు ది జోరు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం రావులపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ అభ్యర్థి నాదిరిగా శ్రీకాంత్ రెడ్డి గెలుపు పక్కా అని వ్యక్తినిబలపరిచిన అభ్యర్థులు తెలిపారు 10 సంవత్సరాలసుదీర్ఘ పాలనలో కెసిఆర్ చేసిన అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు బయలుపరిచిన వ్యక్తి తెలంగాణ బిడ్డ తెలంగాణ పులిబిడ్డ కెసిఆర్ కె సాధ్యమని తెలిపారు రావులపల్లి ప్రజలందరూ భారీ మెజార్టీతో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి ఈ గ్రామాన్ని జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా ఈ గ్రామాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తానని సర్పంచ్అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు ప్రచార కార్యక్రమంలో పెద్దలు నాయకులు మా అక్కలు చెల్లెళ్లు సోదరులు అందరూ పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొని గెలుపుకు నాంది అని శుభ వచనాలు అందరూ పలుకుతున్నారు కానీ భారీ మెజార్టీతో గెలవాలని ప్రజలందరికీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చే గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నాయక ధన్యవాదములు అని సర్పంచ్ అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు



## మరణంలోనూ విజయాన్ని సాధించిన టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గురువారం నిర్వహించిన పోలింగ్ లో అనుకోని సంఘటన చోటుచేసుకుంది. వేములవాడ అర్బన్ మండలం చింతల్ తానా ఆర్ అండ్ ఆర్ కాలనీ లో మరణించిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ప్రత్యర్థి కంటే 378 ఓట్ల మెజార్టీతో గెలిచాడు. చింతల్ టానా ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన చర్ల మురళి (50) అనే బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పోటీలో నిలిచి తన గెలుపు కోసం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి డిసెంబర్ 4వ తేదీ గురువారం రోజున రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించి వచ్చిన తర్వాత గుండెపోటుతో మరణించడం జరిగింది. అయితే డిసెంబర్ 11వ తేదీ గురువారం రోజున జరిగిన సర్పంచ్ ఎన్నికలలో సుమారు 700 పైచిలుకు ఓట్లు సాధించి తన సమీప అభ్యర్థి పై 378 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు అనధికారంగా తెలిపారు. దీనితో సర్పంచ్ గా గెలిచిన అభ్యర్థి జీవించి లేనందున ఎన్నికల అధికారులు గెలుపును ప్రకటించలేదు. దీనితో ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. తదుపరి జరిగే చర్యలపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చిస్తున్నారు. చింతల్ టానా సర్పంచ్ పదవిపై ఏమి జరుగుతుందోనని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉత్కంఠ నెలకొని ఉంది.

# జోనల్ కమిషనర్ను కలసిన మణికొండ నాయకులు


Bharatha Rashtra Samithi
Manikonda Muncipality, Gandipet Mandal, R.R. District
Plot no: J4, Road no.5 C/E, Panchavati colony, Manikonda - 500089

Dated the 8th Dec 2025
To
The Zonal Commissioner,
GHMC Serilingampally.

Sir,
Sub:- Issues related to erstwhile Manikonda Municipality – Request for intervention – Regarding.

In the first instance, with the upgradation from Manikonda Municipality into Corporation by merging with GHMC, we hope that the civic services will improve and can get better infrastructure to the public. In this connection, it is submitted that

1. **Revision of property tax from Capital value to Rental Value**: At present the property tax is being collected on Capital Value in the erstwhile Manikonda Municipality which is three times higher than the GHMC. Also, the erstwhile Manikonda Municipal Council miserably failed in addressing this issue despite citizen's representations. Since, the GHMC property tax is calculated on ARV and the erstwhile Manikonda Municipality is merged with GHMC, let the property tax be collected on ARV basis instead on Capital Value.
2. **Revision or rearrangement of Electoral Rolls**: It seems the erstwhile Manikonda Municipality with the help of Revenue Authorities, took up the segregation and revision or rearrangement of electoral rolls. In this connection, we request that instead of local staff, outsiders may be posted to do this job in order to have free and fair democratic electoral rolls. Also, kindly arrange to look into the genuicity of bulk voters in one address to avoid duplicate voters of different areas or outsiders of Manikonda area.


Bharatha Rashtra Samithi
Manikonda Muncipality, Gandipet Mandal, R.R. District
Plot no: J4, Road no.5 C/E, Panchavati colony, Manikonda - 500089

3. **Quality Infra works:** As of now though the term of erstwhile Municipal Council was expired during Jan'25, still the Infra works are being carried out at the instructions of the ex-councilors and the quality of works are of very substandard. There are numerous complaints about the quality, mismanagement and corruption. Hence, please ensure that no biased decisions are taken or partiality is shown to the representations of the other communities or political parties where genuine public concern is there. Also, it is not out of place to mention that in many instances, the tenders were called for after completion of the works, which is nothing but gross misuse of office. Hence, need due diligence in award of work orders please.
4. **Unauthorized Constructions, Issuance of OCs and TDRs**: A detailed inquiry is needed on the demolitions of unauthorized constructions, issuance of OCs to unauthorized constructions and TDRs during the term of Council, as per the terms of Telangana Municipal Act.
5. **Serious Traffic issues:** The two main roads, pipeline road and Marrichettu road of erstwhile Manikonda Municipality are too busy traffic roads and during peak hours even emergency vehicles like Ambulances and Fire tenders can't move. The erstwhile Municipal council could not even move the electrical poles causing road blockage which are mainly traffic hazard. Hence, there is an urgent need to widen the busy traffic roads.

Hope necessary action will be taken in the said matters to uphold the implementation of GHMC Act in its true spirit.

Thanking you,

Yours sincerely,

(SITARAM DHULIPALA) President
(K.DHANRAJ) Working President
(G.NARENDER YADEV) General Secretary





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 డిసెంబర్ 2025**మణికొండ మునిసిపాలిటీ పరిధి భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులుసీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, శ్రీధర్, బిందు దేవి ప్రియ, తది తరులు శుక్రవారం రోజున గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ షేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్ రావు ఐ.ఏ.ఏస్ ను మర్యాద పూర్వకముగా కలువడం మరియు వినతి పత్రం అందజేయడం జరిగినది.

అందులో చర్చనీయాంశంగా మణికొండ మునిసిపాలిటీలో ఆస్తి విలువల అంచనా ప్రకారం ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారని, హైద్రాబాదులో మాత్రం నెలసరి కిరాయి ప్రాపర్టీ ట్యాక్స్ ప్రకారం వసూలు చేస్తున్నారని, హైద్రాబాదులో ఓటరు నమోదు ఒక పద్ధతి ప్రకారం ఉన్నవని అందుకు బిన్నంగా మణికొండలోని కుటుంబ సభ్యుల ఓట్లు తలా ఒక పోలింగు స్టేషన్లలో ఉన్నావని అట్టి తేడాలు లేకుండా సరి చేయాలని, మణికొండలో నామ మాత్రపు అనుమతులు తీసుకొని ఇష్టా ఇష్టల ప్రకారం అడ్డు అదుపు లేకుండా కట్టడాలు చేస్తున్నారని, అట్టి వాటిని కట్టడి చేయాలని, మణికొండలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్నదని అందుకు తగ్గ ప్రణాళిక చేయాలని కోరాడ మయినది, ప్రతి సమస్యకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి మార్గం అవలంబించడం జరుగు తుందని నమ్మ బలికినాడు.

# నెమిలి నగరులో అయ్యప్ప పూజ



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 12 డిసెంబర్ 2025**శుక్రవారం రోజున నెమలి నగర్ స్థానిక భక్త దంపతులు దండుగ లక్ష్మీ శ్రీనివాస్ (మాజీ అధ్యక్షుడు) వారి పుత్రులు కుమార్, చంటి ఆధ్వర్యములో శివాలయం దేవస్థానములో పూజ తదనంతరము అయ్యప్ప స్వామి మహ పడి పూజ గణముగా జరిగినట్లు తెలియ జేసినారు. ఇట్టి కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, దేవి ప్రియ, బిందు తది తరులు పాల్గొన్నారు.

## నాడు ప్రజల ఆశీర్వాదం..
## నేడు సమస్యలకు పరిష్కారం..





**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) డిసెంబర్ 12** జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ బస్తీ లక్ష్మీ నరసింహ నగర్ ప్రాంతాలలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ . జల మండలి అధికారులు విద్యుత్ అధికారులు.. %డ% జిహెచ్ఎంసి అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.. బస్తీలో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. డ్రైనేజ్, నీటి సమస్య,ఎన్నో ఏళ్ల తరబడి ఉన్నటువంటి కరెంట్ స్తంభాలా సమస్యను, స్థానికులు ఎమ్మెల్యే దృష్టి తీసుకొచ్చారు.సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు..ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి, ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సంబంధిత శాఖాధికారులకు సూచనలు చేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యమని, తన పరిధిలో అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీ ప్రజలు.కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు.. తదితరులు..పాల్గొన్నారు.

# పట్లూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరశురాం గెలుపు పక్క



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రసాద్ కుమార్ ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో పట్లూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పరుశురాం భారీ మెజార్టీతో గెలుస్తుందని చాట్లరాకేష్ మాజీ ఎంపిటిసి రాజు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల సంక్షేమం అని కాంగ్రెస్ ప్రభుత్వంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు అనేక సంక్షేమ పథకాలు వెనువెంటనే ప్రారంభం కాబోతున్నాయని గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భానోత్ పరిషరాములు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించే బాధ్యత మీది ఈ గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పెద్దలు సీనియర్ నాయకులు మర్పల్లి మండల ప్రెసిడెంట్ తుమ్మల సురేష్ ప్రజలకు సభాముఖంగా తెలిపారు

# దార్లపల్లి గ్రామంలో కారు దే జోరు
# తలారి లక్ష్మి కృష్ణ ను గెలిపిద్దాం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం దార్లపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి తలారి లక్ష్మి కృష్ణ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలు పెద్ద లుఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది మాజీ సర్పంచ్ గొల్ల మల్లయ్య ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయమని గ్రామ ప్రజలందరూ మమేకమై బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి తలారి లక్ష్మి కృష్ణకు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు మాజీ సర్పంచ్ గొల్ల మల్లయ్య బాలరాజ్ జనాలు రాములు, గోపాల్ నారాయణ వేణుగోపాల్ పెంటయ్య నయీమ్ రాజేష్ అశోక్ భారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనపూర్ కారు దే భలే జోరు సర్పంచ్ అభ్యర్థి
# సంతోష్ గెలుపు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబరు 12 (ప్రజాబలం) వికారాబాద్:** మర్పల్లి మండలం ఘనపూర్ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో ఘనపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా సంతోష్ బ్యాటు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు మహిళా సోదరులు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొని బ్యాట్ గుర్తుకు ఓటేసే బాధ్యత ప్రజలందరికీ గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత సంతోష్ శంకర్ పటేల్ ది అని సభాముఖంగా తెలిపారు మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి సంతోషిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసుకుంటూ ధన్యవాదాలు తెలిపారు

# కొంషట్ పల్లి సర్పంచ్ అభ్యర్థి మన్నె
# సుధాకర్,గెలుపు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్,12(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా :**మర్పల్లి /మండల పరిధిలోని కొంషట్ పల్లి గ్రామంలో ప్రచారం కార్యక్రమంలో భారీ ఎత్తున గ్రామంలో ర్యాలీ చేస్తూ నినాదాలు చేస్తూ కార్యక్రమంలోపాల్గొన్న మన్నె సుధాకర్ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు, రోజురోజుకు పెరుగుతున్న కారు జోరు మా గ్రామంలోని ప్రతి చెల్లి పెళ్లి కానుకగా 10, 116 కానుక పెద్దన్నయ్యగా ఇస్తానని సర్పంచ్ అభ్యర్థి మన్నె సుధాకర్ తెలిపారు, గ్రామంలో చనిపోయిన కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థికంగా 5011 రూపాయలు సహాయం చేస్తానని తెలిపారు తాగునీరు, రోడ్లు పారిశుధ్యం వీధి దీపాలు డ్రైనేజీ సిసి రోడ్లుగ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో నా వంతు కృషి చేస్తానని సభముఖంగా గ్రామ ప్రజలకు తెలియపరుస్తా ఉన్నాను. అన్ని వర్గాల ప్రజలు మమేకమై భ్రమరతం పడుతూ ఆహ్వానిస్తున్నరని తెలిపారు అదేవిధంగాప్రజలు అందరూమమేకమై ప్రచార కార్యక్రమానికి ఉత్సాహం చూపుతున్నట్లు అన్ని వర్గాల వారూ బ్రహ్మరథం పడుతున్నట్లు తెలిపారుగెలుపు పక్కగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు నేను చేసిన సేవ కార్యక్రమాలు గ్రామ ప్రజలు గుర్తించి నాకు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని



అన్ని రంగాలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నాయబ్ గౌడ్,సర్పంచ్ అభ్యర్థి మన్నే సుధాకర్ సుధాకర్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు మహిళా సోదరులు ప్రచార కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొనాలని సర్పంచ్ అభ్యర్థిని మన్నే సుధాకర్, కత్తెర గుర్తుకు ఓటు వేసిభారీ మెజార్టీ గెలిపించాలని తెలిపారు.

# అవకాశం ఇస్తే పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వప్న సురేందర్ గౌడ్ గెలుపు దిశగా ఇంటింటి ప్రచారం





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండలం ఎస్, ఇటిక్యాల, గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల పోరులో సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం హెూరాహెూరీగా సాగుతోంది, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి, స్వప్న సురేందర్ గౌడ్, గెలుపు దిశగా ప్రచారం కొనసాగుతుంది, ప్రచారంలో స్వప్న సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, తాను పుట్టిన ఊరు రుణం తీర్చుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందని, సర్పంచిగా అవకాశం ఇస్తే, మంత్రి దామోదర్ రాజనర్సింహ, అండదండలతో గ్రామంలోని, ఉన్న సమస్యలను, పరిష్కరించేందుకు కృషి చేస్తానని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, గ్రామంలోని డ్రైనేజీ,లైటింగ్స్,సిసి రోడ్ల, వంటి అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని, గ్రామాలు అభివృద్ధి కావాలంటే, కాంగ్రెస్ ప్రజాపాలన పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు గ్రామంలోని మహిళలు, పురుషులు, యువకులు, గ్రామ పెద్దలు, నన్ను ఆదరించి నా వెంట నడుస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటూ, ఇదే ఊపుతో రేపు14వ, తారీకున ఆదివారం జరగబోయే ఓటింగ్ లో కత్తెర,గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించగలరని, స్వప్న సురేందర్ గౌడ్, ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలను, వేడుకుంటున్నారు......

## ముస్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పడిగే జ్యోతి ఘనవిజయం 225,ఓట్ల మెజార్టీతో



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:)**ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం, మండలంలోని ముస్లాపూర్,గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పడిగే జ్యోతి 225 ఓట్లతో సర్పంచిగా ఘనవిజయం సాధించింది,గ్రామ ప్రజలు నన్ను ఆదరించి నన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉండి మీ సేవలో ముందుంటానని పడిగే జ్యోతి అన్నారు,

నన్ను గెలిపించిన ప్రతి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని పడిగె జ్యోతి, అన్నారు...

## వివేకానంద కమిటీ హాల్ లో నిర్వహించిన వికలాంగుల దినోత్సవం



**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్) డిసెంబర్ 12** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులను కూడా మోసం చేసిందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. శుక్రవారం అమీర్ పేట లోని వివేకానంద కమిటీ హాల్ లో నిర్వహించిన వికలాంగుల దినోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వికంగుల పెన్షన్ లను 6 వేల రూపాయల కు పెంచుతామని హామీ ఇచ్చి ఓట్లను దండుకొని తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. వికలాంగులు ఐక్యమై హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మానసిక వికలాంగులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో దివ్యంగులకు వివిధ రకాల పరికరాలు, వాహనాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. బి ఆర్ ఎస్ నాయకుడు కరుణాకర్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. తమ పుట్టినరోజు సందర్భంగా మిగిలిన నాయకులు కూడా వికలాంగులకు చేయూత అందించాలని చెప్పారు. మనిషి ఎంత సంపాదించినా వెంట ఏవి రావని, పేదలకు సాయం అందించి అండగా నిలిచినప్పుడే నిజమైన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో రోజా రెడ్డి, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు ప్రవీణ్ రెడ్డి, అశోక్ యాదవ్, సురేష్ గౌడ్, పీయూష్ గుప్త, గోపిలాల్ చౌహన్, వనం శ్రీనివాస్, ఆకుల రాజు, ప్రదీప్ గౌడ్, హరిసింగ్, గులాబ్ సింగ్ తదితరులు ఉన్నారు.



## నేటి నుంచి 27 వరకు ఆట సేవ డేస్

హైదరాబాద్ అగ్రరాజ్యం అమెరికాలో స్థిరపడ్డ తెలుగు వారితో ఏర్పడ్డ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ నెల 27 వరకు తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు జయంత్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సేవా కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను ఎలక్టెడ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, నర్సిరెడ్డి సాయి, తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు అభ్యసించి అగ్రరాజ్యంలో స్థిరపడ్డా మాతృభూమిపై ప్రేమతో 35 ఏళ్ల క్రితం తమ సంఘం ఆవిర్భవించిందని చెప్పారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలతో తెలుగు వారికి అన్ని రకాలుగా సేవలు చేయాలన్న లక్ష్యంతో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. హైదరాబాదు విశాఖపట్నం తో పాటు గ్రామీణ మండల ప్రాంతాలలో కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈ ఏడాది మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై యువతకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ రాష్ట్ర మంత్రులు హాజరవుతారని చెప్పారు. ఈనెల 27న రవీంద్ర భారతిలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమం తో కార్యక్రమాలు ముగుస్తాయని చెప్పారు.

# అశోక్ కాలనీలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) డిసెంబర్ 12** పారదర్శకత లోపం కారణంగానే %+ఎవీజ% లో డివిజన్ ల డీ లిమిటేషన్ తప్పులతడకగా ఉందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆయన సనత్ నగర్ లోని అశోక్ కాలనీలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అశోక్ కాలనీలో రోడ్లపై అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేస్తూ వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రోడ్డును ఆక్రమించి షెడ్లను నిర్మించారని స్థానికులు ఎమ్మెల్యే కు పిర్యాదు చేశారు. కొందరు వాహనాల పార్కింగ్ కు కిరాయిలు వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఆదేశించారు. వాహనాలను నిలిపే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నే సనత్ నగర్ లో అసలైన అభివృద్ధి జరిగిందని అన్నారు. ట్రాఫిక్ రద్దీకి సరిపడా ఫతే నగర్ ఫ్లై ఓవర్ లేక వాహనదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం హయాంలో ఫ్లై ఓవర్ విస్తరణ, సనత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం కోసం 100 కోట్ల రూపాయలు మంజూరు చేసి శంఖుస్థాపన చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పనులను రద్దు చేసిందని వివరించారు. ఈ ప్రభుత్వానికి ప్రజా సమస్యలు పట్టవని, అభివృద్ధి పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. డివిజన్ ల విభజన సక్రమంగా లేకపోవడంతో ప్రజలు గందరగోళం కు గురయ్యే పరిస్థితి నెలకొందని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని తప్పిదాలపై వివరాలు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. డీ లిమిటేషన్ లో జరిగిన తప్పిదాలపై ప్రభుత్వం సక్రమంగా స్పందించకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామని చెప్పారు.



బస్తీ దవాఖాన తనిఖీ

అశోక్ కాలనీలోని బస్తీ దవాఖాన ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకస్మిక తనిఖీ చేశారు. దవాఖాన లో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా?, ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట %ణజ% శ్రీనివాస్, %జుజు% వెంకటనారాయణ, వాటర్ వర్క్స్ %+వీ% ప్రభాకర్, స్ట్రీట్ లైట్ %ణజు% శిరీష, ఎలెక్ట్రికల్ %ూజు% శ్రీనివాస్, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, నోమాన్, జమీర్, రాజేష్ ముదిరాజ్, శేఖర్, వసీం, బాలరాజ్ షౌకత్ తదితరులు ఉన్నారు.

# ఓటరు జాబితా సమగ్ర సవరణలో క్షేత్రస్థాయి పరిశీలన కీలకం



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 12:**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను చాలా జాగ్రత్తగా చేయాలని ఎఆర్ఓ, ఈఆర్ఓలకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.

శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన ప్రధాన ఎన్నికల అధికారిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలోడిప్యూటి సిఈఓ హుస్సేన్, ఐటి సెక్షన్ అధికారి చిరంజీవులుతో కలిసి ప్రధాన ఎన్నికల అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మ్యాపింగ్ ప్రక్రియ 15 శాతం మాత్రమే అయిందని, చాలా వెనుకబడి ఉందని రెండువారాలలో 30 శాతం పూర్తి చేసి మెరుగుపరచాలన్నారు. ఎఈఆర్ఓలు పూర్తి బాధ్యత తీసుకొని బిల్ఓలకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బిఎల్ఓలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయడంతోపాటు ఫోటోలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్ ప్రక్రియలో క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని అదేవిధంగా ఈ ప్రక్రియను పకడ్బందిగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వెబ్‌సైట్‌లో సెర్చ్ ఆప్షన్ ద్వారా హౌస్ నంబర్, పేరు & EPIC నంబర్ ద్వారా సెర్చ్ చేసే ఆప్షన్తో మ్యాపింగ్ కొంత సులువు అయిందన్నారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని, కంప్యూటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక నియోజకవర్గం నుండి ఈఆర్ఓలతో మ్యాపింగ్ ప్రక్రియ ఏవిధంగా జరుగుతుందని, ఇందులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవిధమైన సహాయ సలహాలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయము ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని అన్నారు.



## వ్యక్తిత్వ హక్కులు కాపాడాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన పవన్ కళ్యాణ్

న్యూ డిల్లీ డిసెంబర్ 12 ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కళ్యాణ్ తన వ్యక్తిత్వ హక్కులు కాపాడాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తమ ఫోటోలను, వీడియోలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో మార్ఫింగ్ చేసి దుర్వినియోగం చేస్తున్న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.అయితే పవన్ పిటిషన్‌ని శుక్రవారం విచారించిన ఢిల్లీ హైకోర్టు ఈ విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం అవుతున్న లింకులను 48 గంటల్లోగా తమకు అందించాలని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించింది. అంతేకాకుండా, ఆ లింకులపై వారం రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. పవన్ కళ్యాణ్ ఇమేజ్‌ను వీడియోలను ఉపయోగించి ంఎ ద్వారా సృష్టించిన తప్పుడు కంటెంట్‌ను తొలగించాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం డిసెంబర్ 22కు వాయిదా వేసింది. ఢిల్లీ హైకోర్టు తాజా ఆదేశాలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తాత్కాలికంగా ఊరట లభించినట్లయింది.

# మణికొండలో విలీనంపై అభ్యంతరాల వెల్లువ



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం 12 డిసెంబర్ 2025మణికొండ, పుప్పాలగూడ, నెక్నంపూర్ గ్రామ పంచాయతీలుగా విరాజిలు సమయాన స్థానిక ప్రజల అనుకూలతతో మణికొండ మున్సిపల్ కౌన్సిల్గా ఏర్పిడడం సబబే. ప్రస్తుత తరుణంలో ప్రజాబిప్రాయ సేకరణ చేపట్టకుండా ఔటర్ రింగ్ రోడ్ ఆవల వైపు వరకు ఉన్న 27 మున్సిపాలిటీ లను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసే పరిధి చట్టబద్ధత కాదని, పెరిగిన జనాభాకు దామాషా ప్రకారం, పరిపాలనా సౌలభ్యం కొరకు మణికొండలో కనీసం 6 వార్డులు ఏర్పరచ వలసి ఉండగా కేవలం 2 వార్డులు ఏర్పరచడం దుర్భరమని అభ్యంతరం వ్యక్త పరుస్తు ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్, ఫైనాన్స్ సెక్రటరీ సాయిరాం, మహిళా విభాగం అధ్యక్షురాలు స్రవంతి, మహిళా విభాగం ఫైనాన్స్ సెక్రటరీ దేవి ప్రియ మరియు గోపాల్, మల్లేశం తది తరులు తెలియ చేయడం జరిగినది.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 : 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని,ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.2వ విడతలో భాగంగా ఈ నెల 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని,కన్నేపల్లి, నెన్నెల,కాసిపేట, తాండూర్, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని,ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు.అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు,మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఆడబిడ్డగా అభివృద్ధి వైపు నడిపిస్తా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి



ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా: వట్టిపల్లి,మండల పరిధిలోని మరవెల్లి, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి, చిన్నపట్ల మల్లేశ్వరమ్మ, శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు, ఇంటింటా తిరుగుతూ ప్రజలతో మాట్లాడిన ఆమె, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత ఇవ్వాలి, కత్తెర గుర్తుకే మీ విలువైన ఓటు వేయండి అంటూ కోరారు,గ్రామంలో డ్రైనేజీ, రోడ్లు, త్రాగునీటి సమస్యలు, ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటూ, గతంలో కూడా కాంగ్రెస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం, ప్రభుత్వ పాఠశాల వద్ద సీసీ రోడ్డు, ప్రైమరీ స్కూల్ రోడ్డు, పలు కాలనీల్లో సీసీ రోడ్లు వేయించాము, ఈసారి అవకాశమిస్తే ఇంకా పెద్దఎత్తున అభివృద్ధి చేపడతా, అని మల్లేశ్వరమ్మ హామీ ఇచ్చారు,



మాజీ సర్పంచ్ శివశరణ్, మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఎప్పుడూ ముందుంటుంది ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ,కూడా పలు సమావేశాల్లో అభివృద్ధి పథకాలను వివరించారు, గ్రామం అభివృద్ధి కావాలంటే సర్పంచ్ అభ్యర్థి మల్లేశ్వరమ్మతో, పాటు వార్డ్ సభ్యులందరినీ గెలిపించాలి అన్నారు,ఈ కార్యక్రమంలో (టీపీసీసీ) ఉపాధ్యక్షుడు చిన్నపట్ల సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ శివశరణ్, మాజీ ఉప సర్పంచ్ బస్వరాజ్, ఆత్మకమిటీ డైరెక్టర్ పెద్దగోళ్ళ సాయిబాబా, పెద్దపట్ల రాజు పటేల్, చిన్నపట్ల పరమేశ్వర్, జుట్టు పెద్ద నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ మంగలి వీరయ్య, మంతూరి రాజు, వెంకట్ యాదవ్, శ్రీకాంత్, ఒగ్గు మహేష్, చెన్నగొల్ల మహేష్, వడ్ల సంగన్న, వడ్ల గురువు, మాజీ ఎంపీపీ అనుసమ్మ, మళ్ళుగాళ్ల శివనీల, ఒగ్గు రమేష్, సాయి ప్రకాష్, జుట్టు చిన్న నర్సింలు, సకూరి అశోక్, అల్లదుర్గం విష్ణు, సకూరి సంగన్నతో పాటు గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు చిన్నపట్ల మల్లేశ్వరమ్మ, వెంట ప్రచారంలో పాల్గొన్నారు .....

# ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 : ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వైద్య సేవలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సందర్శించి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా గుత్తేదారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన అమృత్ 2.0 నిర్మాణ పనులను పరిశీలించి ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక జీవనశైలికి మరింత చేరువగా ఆయుర్వేదం.. సరికొత్త కార్యక్రమంతో డాబర్




హైదరాబాద్, 12 డిసెంబర్, 2025: ఆయుర్వేదాన్ని ఆధునిక జీవనశైలికి మరింత చేరువ చేసేందుకు, ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించే యువ తరానికి మరింత దగ్గరయ్యేందుకు ఒక వ్యూహాత్మక కార్యక్రమంతో ముందుకొచ్చింది ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుర్వేద ఆరోగ్య సంరక్షణ సంస్థ డాబర్ ఇండియా లిమిటెడ్.

ప్రపంచవ్యాప్తంగా సమగ్ర ఆరోగ్యంపై ఆసక్తి పెరుగుతోన్న నేపథ్యంలో.. డాబర్ సంస్థ మూడు ప్రధానమైన అంశాలపై దృష్టి సారించింది. ప్యాకేజింగ్ ను ఆధునీకరించడం, 'ఆయుర్వేద సంవాద్' ద్వారా అవగాహన కల్పించడం, ఆరోగ్య శిబిరాల ద్వారా సామాజిక సేవ అనే అంశాలపై దృష్టి పెట్టింది.

ఈ సందర్భంగా డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్-ఎథికల్స్ డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, "డాబర్ తన మొత్తం ఆయుర్వేద ఔషధాలు, ఎథికల్ ఉత్పత్తులను కొత్త, ఆధునిక ప్యాకేజింగ్‌లో విడుదల చేసింది. కొత్త డిజైన్‌లో బోల్డ్ బ్రాండ్ గుర్తింపు, కనువిందైన రంగుల కలయికతో మెరుగైన చదవగలిగే అక్షరాలతో ఉంటుంది. ఇది బలమైన ఉనికిని, వినియోగదారులతో బలమైన అనుసంధానాన్ని కల్పిస్తుంది. ఈ మార్పు సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మేళవిస్తూ, ఆయుర్వేద ప్రామాణికతను కాపాడే డాబర్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

వినియోగదారులకు అవగాహనను పెంచేదిశగా హైదరాబాద్‌లో డాబర్ తన సరికొత్త కార్యక్రమం "ఆయుర్వేద సంవాద్"ను నిర్వహిస్తోంది. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, పరిశోధకులు, కీలక అభిప్రాయ నాయకులు ఒకే వేదికపైకి వచ్చి.. ఆయుర్వేద పునాదులు, ఆచరణాత్మక అన్వయాలు, ఆధునిక జీవనశైలి సవాళ్లను ఎదుర్కోవడంలో దాని పాత్రపై 'సంభాష' అనే పరస్పర చర్చలు జరుపుతారు. రోజువారీ జీవితంలో ఆయుర్వేదాన్ని అందిపుచ్చుకునేందుకు ఆచరణీయ వ్యూహాలను రూపొందించడం, కొత్త పరిశోధనా అవకాశాలను తెరవడం ఈ కార్యక్రమం లక్ష్యం" శ్రీ శివ కుమార్, సేల్స్ హెడ్ - సౌత్ ఇండియా, డాబర్ ఇండియా లిమిటెడ్.

సామాజిక బాధ్యత అనే తన వారసత్వాన్ని కొనసాగిస్తూ, దేశవ్యాప్తంగా ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఆయుర్వేద ఔషధాలు, డయాగ్నస్టిక్ పరీక్షలు, చికిత్స అందించే ఆరోగ్య శిబిరాలను విస్తరించే ప్రణాళికలను కూడా డాబర్ ప్రకటించింది. ఈ చొరవ సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులోకి తేవాలనే డాబర్ లక్ష్యాన్ని బలపరుస్తుంది.




"ఆయుర్వేదం కేవలం పురాతన సంప్రదాయం మాత్రమే కాదుబీ డాబర్‌లో మాకు అది ఆధునిక శాస్త్రం. ఈ మహోన్నత జ్ఞానానికి మేము కాపలాదారులమే కానీ, దాని ప్రయోజనాలను ఘనమైన ఆధారాలతో నిరూపించే బాధ్యత కూడా మాదే. అందుకే పురాతన గ్రంథాల జ్ఞానాన్ని అత్యాధునిక పరిశోధన, క్లినికల్ ట్రయల్స్, కఠిన నాణ్యతా పరీక్షలతో మేళవిస్తాము. మా ఉత్పత్తులు 'వారసత్వంతో ధృవీకరించబడినవి, శాస్త్రంతో సమర్థించబడినవి'. సంప్రదాయం-ఆధునిక ఆధారాల మేళవింపే ఈ కలయికే ఆయుర్వేదాన్ని నేటి కొత్త తరానికి నమ్మదగినదిగా, ప్రభావవంతంగా మారుస్తోంది" అని డాక్టర్ ప్రసాద్ అన్నారు.

ప్రాకృతిక, నివారణాత్మక ఆరోగ్య పరిష్కారాలను ఎక్కువగా కోరుకుంటున్న వినియోగదారులకు అనుగుణంగా, డాబర్ బహుముఖ విధానం ఆయుర్వేదం కేవలం సంప్రదాయం మాత్రమే కాదు, నమ్మకమైన ఆధునిక ఆరోగ్య వ్యవస్థగా %-% నేటి వేగవంతమైన జీవితంలో అవిభాజ్య అంశంగా మారేలా చేస్తోంది.

డాబర్ ఇండియా లిమిటెడ్ గురించి:

భారతదేశంలోని ప్రముఖ %ఖీవీజ+% కంపెనీలలో ఒకటైన డాబర్ ఇండియా లిమిటెడ్‌కు నాణ్యత, నమ్మకం అనే 141 సంవత్సరాల వారసత్వం ఉంది. డాబర్ ఉత్పత్తులు ఈ రోజు భారతదేశంలోని 10 ఇళ్లలో 8 చోట్ల చేరుతున్నాయి %-% ఇది తరతరాలుగా మాపై ఉంచిన విశ్వాసానికి శాశ్వత సాక్ష్యం. మా పోర్ట్‌ఫోలియోలో మూడు రూ.1,000 కోట్ల బ్రాండ్‌లు, మూడు రూ.500 కోట్ల బ్రాండ్‌లు, 16 బ్రాండ్‌లు రూ.100-500 కోట్ల పరిధిలో ఉన్నాయి. డాబర్ ఇండియా %ఖీవీజ+% పోరిధిలో తొమ్మిది పవర్ బ్రాండ్‌లు %-% ఆరోగ్య రంగంలో డాబర్ చ్యవన్‌ప్రాష్, డాబర్ తేనె, డాబూర్ హానిటస్, డాబర్ పుదిన్ హార, డాబర్ లాల్ తైల్‌బీ పర్సనల్ కేర్ రంగంలో డాబర్ ఆమ్లా, డాబర్ రెడ్ పేస్ట్, వాటికబీ ఆహార-పానీయాల రంగంలో రియల్.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com